కారేపల్లి మండల పర్యటనలో భాగంగా సభలో ప్రసంగిస్తున్న ఎంపీ నామ నాగేశ్వరరావు (వార్త 5లో)

మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం I 22 I ఫిబ్రవరి I 2023 I పేజీలు : 12

ప్రతి భక్తుడూ కళ్యాణం వీక్షించేలా ఏర్పాట్లు

- 30న శ్రీరామనవమి, 31న పుష్కర పట్టాభిషేకం
- మిథిలా స్టేడియంలో సెక్టారు ప్రణాళిక
- అధిక ధరల కట్టడి
- శ్రీరామనవమి, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం

- భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 21 (మనం ప్రతినిధి) :
ప్రతి భక్తుడు సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. మంగళవార ఐడిఓసి కార్యాలయంలో శ్రీరామనవమి, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం భక్తుల మన్ననలు పొందే విధంగా ఘనంగా నిర్వహించుకున్నామని, ఈ సంవత్సరం అదే స్ఫూర్తితో దిగ్విజయంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేద్దామని చెప్పారు. మార్చి 30వ తేదీన శ్రీరామనవమి, 31వ తేదీన పుష్కర పట్టాభిషేకం మహోత్సవాలు జరుగనున్నట్లు చెప్పారు. స్వామివారి వేడుకలు నిర్వహించనున్న మిథిలా స్టేడియంలో సెక్టారు ప్రణాళిక తయారు చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. స్టేడియాన్ని సెక్టార్లుగా విభజించాలని, ప్రతి సెక్టారు పర్యవేక్షణకు జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించనున్నట్లు చెప్పారు. వేడుకలు నిర్వహణకు కార్యాచరణ తయారు చేయడంతో పాటు పర్యవేక్షణ అత్యంత ముఖ్యమని చెప్పారు. కార్యాచరణ అమలు పర్యవేక్షణద్వారా వేడుకలు నిర్వహణకు సిద్ధం కావాలని చెప్పారు. కేటాయించిన విధులు ప్రకారం అధికారులు కసరత్తుప్రారంభించాలని చెప్పారు. ముందు నుండే సన్నద్ధం కావడం వల్ల ఎలాంటి లోటుపాట్లుకు తావులేకుండా వేడుకలుఘనంగా నిర్వహించగలమని చెప్పారు. మార్చి 25వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు.మార్చి 1వ తేదీ నుండి భక్తులు టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు ఆన్లైన్లో అందుబాటులో ఉంచాలని చెప్పారు. భక్తులు టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీఓ కార్యాలయాల్లో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పోస్టల్, మీ సేవా, కార్గో సర్వీసులు ద్వారా భక్తులకు స్వామివారి తలంబ్రాలు,

more 2లో...

నాడు మురికి కూపం నేడు ఉద్యానవనం

గోళ్లపాడు ఛానల్ ఆధునీకరణ

ఖమ్మం, ఫిబ్రవరి 21(మనం బ్యూరో) :
సరిగ్గా మూడేళ్ల క్రితం వరకు అది ఓ మురికికూపం. నిత్యం దుర్వాసనతో.. పక్క నుంచి వెళ్లాలంటేనే కర్చీఫ్తో ముక్కుమూసుకుని నడవాల్సిన దుస్థితి నుంచి. నేడు కాస్త సమయం దొరికితే చాలు అక్కడికి వెళ్లి ఆహ్లాదాన్ని ఎంజాయ్ చేద్దామన్న స్థితికి చేరింది. రోజురోజుకూ పెరుగుతున్న జనాభాతో పట్టణం నుంచి నగరం రూపుదాల్చిన ఖమ్మంలో నిత్యనరకంగా ఉన్న గోళ్లపాడు ఛానెల్ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలన్న ఆలోచన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవ వల్ల ఇది సాధ్యమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ మేరకు సుమారు రూ.70 కోట్ల నిధులతో 22 డివిజన్ల నుంచి వచ్చే మురికి నీటిని పూర్తిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజిగా మారుస్తూ, డ్రైనేజి నీటిని ఎస్టీపీ ద్వారా ప్రాసెస్ చేసి మున్నేరుకు మళ్లించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. నగరంలోని పన్నెండు డివిజన్లకు పైగా ప్రజలు నిత్యం మురికినీటి

more 9లో...

సమాజానికి దిక్సూచి శ్రీశ్రీ కవిత్వమే

- రెడ్బుక్ దినోత్సవ, అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవ సభలో మువ్వా, రవిమారుత్

సమాజానికి దిక్సూచి శ్రీశ్రీ కవిత్వమే
– రెడ్ బుక్ దినోత్సవ, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సభలో మువ్వా, రవిమారుత్

ఖమ్మం కల్చరల్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : సమాజగమనానికి రేపటి తరాన్ని సర్వ సన్నద్ధం చేయటమే లక్ష్యంగా రెడ్ బుక్ డే మరియు అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవాన్ని జరుపుతున్నామని,మాతృభాషలో నైపుణ్యం సాధించినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని విద్యార్థులతో హార్వెస్ట్ విద్యా సంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ అన్నారు. ప్రముఖ కవి రచయిత అట్లూరి.వెంకటరమణ అధ్యక్షతన శ్రీశ్రీ సర్కిల్ లోని శ్రీశ్రీ విగ్రహం వద్ద నిర్వహించిన రెడ్ బుక్ మరియు అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవ సభలో న్యూ ఇరా,హార్వెస్ట్,రెసొనెన్స్ పాఠశాలల విద్యార్థులు ఆలపించిన శ్రీశ్రీ గేయాలు సమాజ స్ఫూర్తిని,మాతృభాష పట్ల రేపటి తరానికి ఉన్న అనురక్తిని తెలిపాయి.మరో అతిథి పోటు ప్రసాద్ మాట్లాడుతూ సమాజం సమభావంతో నడవటం,తారతమ్యం,భేషజాలు లేకుండా సమైక్యతతో నడవటానికి మార్క్స్,ఏంగిల్స్,లెనిన్ ల ఆలోచనలు ఎంత ప్రభావం చూపాయో అదే స్థాయిలో శ్రీశ్రీ కవిత్వం ప్రజా సమూహాలను కదిలించాయని అన్నారు. నాటక రచయిత దేవేంద్ర మాట్లాడుతూ రెడ్ బుక్ దినోత్సవ ప్రస్థానం 175 సంవత్సరాల చరిత్ర కలిగిందని సమాజాన్ని చదవటం ఒక్కటే రేపటి తరానికి ప్రధాన ఆస్తి అన్నారు.. రెడ్ బుక్స్ దినోత్సవం మరియు అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం కలిపి ఒకే వేదికపై నిర్వహించుకోవటం ఈ ఉత్సవంలో విద్యార్థులు మమేకం కావటం మహాకవి శ్రీశ్రీ కవిత్వానికి కుంభాభిషేకం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని ప్రముఖ కవి,ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు అన్నారు..ఈ కార్యక్రమంలో ఎక్సైంట్ శేషగిరి,వివిధ పాఠశాలల ప్రాచార్యులు,సిబ్బంది గాయకుడు రౌతు రవి తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ నాయకుడుపై దాడికి కాటిబోయిన నాగేశ్వరరావు ఖండన

మణుగూరు, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో నాగేశ్వరరావు మాట్లాడుతూ హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ మీద అధికార పార్టీ నాయకులు చేయించిన దాడిని తీవ్రంగా ఖండిచారు .రేవంత్ రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ యాత్ర కి, కాంగ్రెస్ పార్టీకి పెరిగిన ఆదరణ చూసి ఓర్వలేకనే ఇలాంటి దాడులకి తెగబడుతున్నారు, ఇది బీ ఆర్ స్ పార్టీ పాతనానికి ఉదాహరణ తెలంగాణ ప్రజలు అంత గమనిస్తున్నారు దొరల పాలన పోవడం ఖాయం. ఎవరు ఎన్ని చేసిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం అని అన్నారు వెంటనే దాడి చేసిన వారిపైన చేపించిన వారిపైన విచారణ చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోనీ చట్టాల్ని కాపాడాల్సిన బాధ్యత పోలీస్ పైనా వుంది అరచేతితో సూర్యుడిని ఆపడం, దాడులతో కాంగ్రెస్ ను ఆపడం ఒక్కటే అని తెలియజేసారు అధికార పార్టీ నాయకులు పెట్టిస్తున్న అక్రమ కేసులను, అక్రమ దాడులను ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు కోర్స ఆనంద్, బీసీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, మైనార్టీ నాయకులు షేక్ లతీఫ్, యువజన నాయకులు గుండాల శివ, కలబోయినా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన జడ్జి ధీరజ్ కుమార్

మధిర, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): స్థానిక మధిర పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు నవంబర్ నెలలో జాతీయస్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్(క్యాట్) రెండవ దశ లో ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి. ధీరజ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థుల అభినందన సభలో జడ్జి మాట్లాడుతూ ఇలాంటి జాతి స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాల కరిక్యులం, ఉపాధ్యాయులను తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రోత్సాహక నగదు బహుమతి అందుకున్న నలుగురు విద్యార్థులను ,32 మంది మెరిట్ మెడల్ అందుకున్న విద్యార్థులను అభినందించారు .ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆకెళ్ళ భారతి, డీన్ శ్రీనరేష్ గూడెల్లి, అకాడమిక్ డైరెక్టర్స్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య , ఏజీఎం చేతన్ కుమార్, ఆర్ ఐ జయప్రకాష్, జోనల్ అకాడమిక్, కోఆర్డినేటర్ ఎంవి కృష్ణారావు పాల్గొన్నారు.

ప్రతి భక్తుడూ కళ్యాణం వీక్షించేలా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రసాదాలు చేరవేయు విధంగాచర్యలు చేపట్టాలని చెప్పారు. తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీ కేంద్రాలు వద్ద రద్దీ నియంత్రణకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చేయాలని చెప్పారు. భక్తులకు సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆరీకు సూచించారు. విధులు నిర్వహించు సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని చెప్పారు. సెక్టార్లులో ఎల్ఇడి టివిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు ఒక సెక్టారు నుండి మరొక సెక్టారుకు వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. మిథిలా స్టేడియంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు పెద్దఎత్తునవచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని, బస్సుల్లో ఉచితంగా తలంబ్రాలు పంపిణీ చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. పారిశుద్య కార్యక్రమాలు నిర్వహణకు ప్రత్యేక పారిశుద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిపిఓకు సూచించారు. వ్యర్థాలను ఎప్పటికపుడు తొలగించేందుకు జోన్లుగా విభజించి పర్యవేక్షణకు ప్రతి జోను ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని చెప్పారు. అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లులో మంచినీటి సౌకర్యం కల్పించాలని చెప్పారు. స్వామి వారి ప్రసాదాలు, హెరాటళ్లులోని ఆహారపదార్థాలను నాణ్యతలను తనిఖీ చేయాలని ఆహార తనిఖీ అధికారులను ఆదేశించారు.

– అధిక ధరలను కట్టడి చేయాలి –

తినుబండాలను అధిక ధరలకువిక్రయించకుండా హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలను నిర్ణయించాలని భద్రాచలం, ఆర్డీఓకుసూచించారు. లాడ్జిలలో అధిక ధరలు వసూలు చేయకుండా ధరల పట్టిక ఏర్పాటుతో పాటు ఎప్పటికపుడు రూముల ఖాళీల వివరాలను ప్రదర్శింప చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు సూచించారు. అధిక రేట్లుతీసుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వాహనాలు పార్కింగు, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడంతో పాటు భక్తులు గుర్తించడానికి అనువుగా సైన్బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రధాన రహదారుల వెంబడి ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు ప్రత్యేకడ్రైవ్ నిర్వహించాలని డిఆర్డిఓకు సూచించారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటుతో పాటు గజఈతగాళ్లను, నాటు పడవలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పుణ్య కార్యక్రమని భక్తులు ప్రమాదాలకు గురికావొద్దనిచెప్పారు. గోదావరి లోతును తెలియచేయు ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు పటిష్ట పర్యవేక్షణఉండాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

24 గంటలు అత్యవసర సేవలు :

24 గంటలు పనిచేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. భద్రాచలం ప్రధాన ఆసుపత్రిల్లో అత్యవసర వైద్యసేవలు నిర్వహణకుబెడ్లు, రక్త నిల్వలు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఎండబారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లుతో పాటు అత్యవసరమందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. అత్యవసర వైద్య సేవలు నిర్వహణకు తరలించేందుకు వీలుగా 108వాహనాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్సరఫరాల చేయాలని, ప్రత్యాన్మయంగా జనరేటర్లును సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. విద్యుత్ఏర్పాట్లును పరిశీలించి ధృవీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణ చర్యల్లో భాగంగానియంత్రణ చర్యలు చేపట్టాలని, ఏదేని కారణాల వల్ల ఆగిపోయిన వాహనాలను తరలించేందుకు క్రెయిన్లు సిద్ధంగాఉంచాలని రవాణ అధికారులకు సూచించారు. అగ్ని ప్రమాదాలు జరుగకుండా అగ్నిమాపక వాహనాలతో పాటుఅగ్నిమాపక నియంత్రికలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. మహోత్సవాల రోజుల్లో మద్యం, మాసం విక్రయాలనునిలుపుదల చేయాలని, నిరంతర తనిఖీలు చేయాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలనిచెప్పారు. ప్రధాన రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులకు సూచించారు. పరిశ్రమల ఆధీనంలో విశ్రాంతి భవనాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆర్టీఓలను ఆదేశించారు. తదుపరి నిర్వహించే సమావేశానికి కేటాయించిన విధంగాఅధికారులు కార్యాచరణ నివేదికలతో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

పర్ణశాలలో కూడా ఏర్పాట్లు చేయాలి

శ్రీరామనవమి, పుష్కర పట్టాభిషేక మహోత్సవాలు వీక్షించేందుకు పర్ణశాల వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. భద్రాచలంలో చేసిన విధంగానే పర్ణశాలలో ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఎక్కడాఎలాంటి లోటుపాట్లు రావొద్దని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమాదేవి, డిపిఓ రమాకాంత్, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, ఆర్టీఓ వేణు, ఆహార తనిఖీ అధికారివేణు గోపాల్, ర.భ. ఈఈ భీమ్లా, డిఆర్డీ అశోక్ చక్రవర్తి, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, జాతీయ రహదారులు డిఈ శైలజ, కొత్తగూడెం, భద్రాచలం ఆర్టీఓలు స్వర్ణలత, రత్నకళ్యాణి, దేవస్థానం డిఈ రవీందర్, ప్రధాన అర్చకులు పాడిచేటిసీతారామానుజా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ బుక్ డే సందర్భంగా శ్రీశ్రీ కవితాలాపన..

ఖమ్మం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
రెడ్ బుక్ డే సందర్భంగా తెలంగాణ సాహితీ, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం(టిపిఎస్ కె) ఆధ్వర్యంలో శ్రీశ్రీ మహాప్రస్థానం కవితల్ని పలువురు కవులు, కవయిత్రులు చదివారు. తెలంగాణ సాహితీ జిల్లా కో కన్వీనర్ కట్టుకోజ్వల రమేష్ అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో రెడ్ బుక్ డే ప్రాముఖ్యత ను, ప్రాధాన్యతను తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం జిల్లా కన్వీనర్ పారుపల్లి ఝాన్సీ వివరించారు. అనంతరం శ్రీశ్రీ కవితలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కవులు కపిల రాం కుమార్, అద్దంకి విప్లవ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్, అక్షరాల తోవ నిర్వాహకులు నామ పురుషోత్తం, కవయిత్రి తాళ్లూరి రాధ, జ్యోతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం

ఖమ్మం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం (బి) ఖమ్మం నందు, వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు అధ్యక్షతన మాతృభాష ఔన్నత్యం, పై విద్యార్థులకు అవగాహణ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎస్పి హైస్కూల్ తెలుగు పండిట్, మరియు రచయిత కే.బ్రహ్మం గారు విచ్చేశారు. ఈ సందర్భంగా కె. రుక్మా రావు మాట్లాడుతూ మాతృ భాష దినోత్సవం ఆవిర్భావం, మరియు మాతృ భాష అవశ్యకత గురుంచి విద్యార్థులకు చెప్పటం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్త కె. బ్రహ్మం మాట్లాడుతూ,. మాతృభాష అనేది ప్రతి ఒక్కరూ వారి యొక్క విద్యాభ్యాసంలో ఒక సబ్జెక్ట్ గా తప్పనిసరిగా చదవాలని, మాతృభాషను గౌరవించుకుంటే మన తల్లిని మనం గౌరవించుకున్నట్లు అని తెలియజెప్పడం జరిగింది. ఈరోజు పోటీ ప్రపంచంలో ఇతర భాషలు

నేర్చుకుంటూనే మాతృభాషను కూడా సమాన స్థాయిలో నేర్చుకోవాలని చెప్పడం జరిగింది. మాతృ భాష ను ప్రతీ ఒక్కరు బ్రతికించుకోవాలని చెప్పటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో (సి) వసతి గృహ సంక్షేమఅధికారి,ఎ. శ్రీధర్, నాలుగో తరగతి సిబ్బంది మాన్సింగ్, వెంకన్న, నరేష్ ,మహేష్ పాల్గొన్నారు.

భద్రాచలాన్ని ఒకటే పంచాయతీగా కొనసాగించాలి

– గవర్నర్‌కి వినతి పత్రం సమర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య
– క్రికెట్ క్రీడాకారిణి త్రిషకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి

భద్రాచలం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య రాష్ట్ర గవర్నర్ తమిళి సైని రాజ్ భవన్ లో మూడు పంచాయతీల జీవో 45 రద్దు ,తెలంగాణ రాష్ట్ర శాసనసభలో అనైతికంగా ప్రవేశపెట్టినటువంటి ఆమోదించినటువంటి తీర్మానాన్ని చట్టం చేయవద్దని, సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కొరకు రైతుల భూములను అతి తక్కువ నష్టపరిహారంగా 8 లక్షల రూపాయలకు తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ నష్టపరిహారాన్ని 30 లక్షలు రూపాయలకు పెంచాలని కోరుతూ తెలంగాణ గవర్నర్ తమిళ్ సైని కలిసి వినతి పత్రం అందించిన భద్రాచలం ఎమ్మెల్యే పొదేం వీరయ్య. భద్రాచలౌ ప్రాంతాన్ని మూడు పంచాయతీలుగా విభజించడానికి భద్రాచలౌ ప్రజానీకం ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని గవర్నర్ కి స్థానిక ఎమ్మెల్యే వీరయ్య వివరించారు.రాష్ట్ర విభజన అనంతరం ముంపు మండలాలు ఏపీలో కలపటం వల్ల భద్రాచలౌ ప్రాంతం రెండు కిలోమీటర్ల లోపే ఉందని ,ఇప్పటికే డంపింగ్ యార్డ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న భద్రాచలాన్ని మూడు ముక్కలుగా విభజిస్తే భద్రాచల ప్రజలు సాంకేతికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని,జీవో నెంబర్ 45 ద్వారా అసెంబ్లీలో ఆమోదం పొందిమీ దగ్గరికి వచ్చిన మూడు పంచాయతీల బిల్లును పున పరిశీలన చేసి రద్దు పరచాలని కోరారు. అంతేకాకుండా పుణ్యక్షేత్రమైన భద్రాచలౌ ప్రాంత అభివృద్ధి విషయమై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరు చేసే విషయంలో సహాయం చేయాలని కోరారు.దుమ్ముగూడెం మండలం సీతమ్మ సాగర్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి ఇచ్చే నష్టపరిహారం సరిపోదని,నష్టపరిహారాన్ని 30 లక్షల వరకు పెంచాలని అసెంబ్లీ వేదికగా శాసనసభ్యుడిగా తాను వివరించిన ప్రభుత్వం దృష్టి సారించలేదని, తమరు ఆలోచించి రైతులకు న్యాయం చేసే విధంగా సహాయం చేయాలని కోరారు. భద్రాచల ఆడబిడ్డ గొంగడి త్రిష అండర్ 19 ఉమెన్స్ క్రికెట్ టీం లో అద్భుతమైన ప్రతిభను కనబరిచి ప్రపంచ కప్ సాధించడంలో కీలక భూమిక పోషించినటువంటి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందలేదని, సహాయం అందే విధంగా తమరు సిఫారసు చేయాలని శాసనసభ్యులు కోరారు. భద్రాచల ప్రాంత సమస్యలపై గవర్నర్ ను కలిసిన వారిలోపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్,టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,బోగాల శ్రీనివాస్ రెడ్డి,భద్రాచల హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, తెల్లం నరేష్, బూర లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల పక్షపాతి పువ్వాడ ఉదయ్‌కుమార్

– ప్రజా పోరాటాల ద్వారానే ఆయనకు ఘనమైన నివాళి : సీపీఐ

భద్రాచలం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఖమ్మం మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పువ్వాడ ఉదయ్ కుమార్ 17వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి సిపిఐ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల పక్షపాతిగా ప్రజా ఉద్యమాలే పరమావధిగా భావించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం నడిపిన పువ్వాడ ఉదయ్ కుమార్ కార్య దీక్షత చాలా గొప్పదని అన్నారు.ఖమ్మం నగరంలో కార్మికులు ప్రజలు పక్షాన పోరాడి నిలువ నీడ లేకుండా ఉన్న బలహీన వర్గాల ప్రజలకు భూ పోరాటాల ద్వారా గుడిసెలు వేసి వందలాది మంది పేద వర్గాలకు ఆశ్రయం కల్పించిన వ్యక్తి పువ్వాడ ఉదయ్ కుమార్ అని అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో అనేకమంది యువకిశోరాలను పార్టీకి అందించి విప్లవ భావాన్ని కార్యకర్తలకు అందించిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు పువ్వాడ ఉదయ్ కుమార్ అని అన్నారు రాబోయే కాలంలో ఉదయ్ కుమార్ ఆశయ స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజా ఉద్యమాలకు పదులు పెట్టి మరింతకు ముందుకు పోవాలని అన్నారు ఖమ్మం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా నగరంలోని అనేక సమస్యల పరిష్కారం కొరకు ఉదయ్ కుమార్ నడిపిన పోరాటం చాలా గొప్పదని అభివర్ణించారు..ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బల్ల సాయికుమార్ .పడిసిరి శ్రీనివాసరావు. ఏఐవైఎఫ్ నాయకులు డానియల్ ప్రదీప్. కొలిపాక శివ .భరణి హరీష్ .అయినాల రామకృష్ణ .ఎస్ వి ఎస్ నాయుడు .కలగర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

దేశం గర్వించదగ్గ ప్రదర్శన చేయటం చాలా అభినందనీయం

– హైకోర్టు లాయర్ రమేష్‌బాబు

దమ్మపేట, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామానికి చెందిన హైకోర్టు లాయర్ పెనుబల్లి రమేష్ బాబు ఇటీవలే ఐసీసీనిర్వహించిన అండర్-19 ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో రాణించిన క్రికెటర్ గొంగడి త్రిషను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనల్ మ్యాచ్ లో ఇంగ్లాండ్ ఉమెన్స్ టీమ్ పై గెలుపొంది ఇండియా ఉమెన్స్ టీమ్ ఛాంపియన్ గా నిలిచిన వరల్ కప్ గెలుపొందుటలో ముఖ్య భూమిక పోషించి మంచి ప్రదర్శనతో గెలుపునకు ఎంతో విలువైన భాగస్వామ్యం నెలకొల్పిన 24(29 బంతులలో) పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచిన గంగోడి త్రిషను ప్రత్యేకంగా అభినందించారు అలాగే అండర్-19 ఉమెన్స్ క్రికెట్ చరిత్రలో మొదటిసారి ఛాంపియన్ గా నిలిపిన మన భద్రాద్రి జిల్లా ముద్దుబిడ్డ,దేశం గర్వించదగ్గ ప్రతిభ కనపరచడం మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే గర్వకారణం అని ఈ సందర్భంగా గొంగడి.త్రిషను మంగళవారం హైదరాబాద్ లోని వెస్ట్ మారేడుపల్లి తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ,శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేయడం జరిగింది అని రమేష్ బాబు తెలియజేశారు అలాగే. యావత్ దేశమే గర్వించదగ్గ ప్రదర్శన చేయడం చాలా అభినందనీయం అని కొనియాడారు.భవిష్యత్తో ఇంకా మరెన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్ లు ఆడుతూ ఇండియా టీమ్ కి దేశం తరుపున కూడా ఆడాలని ఆకాంక్షించారు.ఇంత మంచి ప్రతిభ కనపరిచి దేశము గర్వించదగ్గ ప్రదర్శన చేసిన మన గొంగడి.త్రిషకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తగిన ప్రోత్సాహం,గుర్తింపు అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ స్టేట్ సెక్రటరీ తెల్లం నరేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన రాచన్నగూడెం గ్రామస్థులు

దమ్మపేట, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : దమ్మపేట మండలం తాటిసుబ్బన్నగూడెం గ్రామంలో మంగళవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును రాచన్నగూడెం సర్పంచ్ కొర్సా గణపతి, ఎంపీటీసీ మడకం. విజయ రాచన్నగూడెం పంచాయితీ లో గత 30 సంవత్సరాల నుండి గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములను సర్వే చేసి రెండు సం'లు పూర్తి కావస్తున్న ఎటువంటి హక్కు పత్రాలు ఇవ్వనందున ఎమ్మెల్యే మెచ్చా.నాగేశ్వరరావు దృష్టి కి తీసుకు పోగా ఎమ్మెల్యే మెచ్చా స్పందించి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించవలసిందిగా కోరారు. త్వరలో నే గిరిజనుల కు పట్టాలు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వగ్గెల.వెంకటేష్,స్థానిక ప్రజాపంధా నాయకులు పోతుగంటి. లక్ష్మణ్ మరియు కుంజా. సూర్యనారాయణ,గ్రామస్థులు పాల్గొన్నారు.

కాసాని నాగప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి పైడి

దమ్మపేట, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : దమ్మపేట మండలం దురదపాడు గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాసాని నాగప్రసాద్ తల్లి హృదయ సంబంధిత వ్యాధితో చికిత్స చేయించు కొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న దమ్మపేట జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మంగళ వారం వారి స్వగృహంలో ఆమె ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితో మండల పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు కొయ్యల అచ్యుతరావు మన్యం అప్పారావు రాయల నాగేశ్వరావు రెడ్డి మళ్ళ నాగయ్య ప్రభాకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కట్టెకోలకు మాతృభాష సేవా శిరోమణి అవార్డు

– శాలువా కప్పి అవార్డు అందజేసిన మంత్రి బొత్స
– అభినందించిన అధికార భాష, ఎడిటర్స్ అసోసియేషన్

ఖమ్మం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యకు విజయవాడలో ఘన సత్కారం లభించింది. ఏపీ అధికార భాషా సంఘం, ఏపి ఎడిటర్స్ అసోసియేషన్ లు సంయుక్తంగా మంగళవారం విజయవాడ గవర్నర్ పేటలోని పార్క్ ఐరిస్ ప్లైమ్ హోటల్ లో అంతర్జాతీయ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. అందులో భాగంగా దేశంలోని మరాఠీ, పంజాబీ, ఒడియా, తమిళ, మలయాళ, ఉర్దూ లంబాడి, సంస్కృతం, హిందీ, గుజరాతి, అస్సామీ, కొంకని, తెలుగు, ఆంగ్లం తదితర మాతృభాషలలో విశేషమైన సేవలందిస్తున్న సాహితీవేత్తలను ప్రముఖులను మాతృభాష సేవా శిరోమణి అవార్డులతో సత్కరించింది. ఈ అవార్డుకు ఎంపికైన ఖమ్మంకు చెందిన కట్టెకోల చిన నరసయ్యను ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఏపి అధికార భాషా సంఘం అధ్యక్షులు పి విజయబాబు, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వివి కృష్ణంరాజులు మాతృభాష సేవా శిరోమణి అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో కట్టెకోల కృషిని అభినందించి ప్రశంసించారు.

సర్వజ్ఞలో ఘనంగా మాతృభాషా దినోత్సవం

ఖమ్మం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : నగరంలోని విడిఓస్ కాలనీలో ఉన్న సర్వజ్ఞ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ నీలిమా నాగేంద్రకుమార్ హాజరై మాట్లాడుతూ ప్రపంచంలోని అందరికీ అమ్మభాష ఎంతో కమ్మనైనదని, ఈ విషయాన్ని గుర్తించే ప్రతి ఏడు ఫిబ్రవరి 21ని ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాష ప్రత్యేకతను తెలుపుతూ విద్యార్థులు ప్రదర్శించిన పలు అంశాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా మన ఊరు – మన బడి పనులు

– పనులలో నాణ్యత పాటించని కాంట్రాక్టర్లు

– నత్త నడకన సాగుతున్న పనులు : కొరవడిన పర్యవేక్షణ

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని సదుద్దేషంతో లక్షల రూపాయలను వెచ్చించి పాఠశాలలకు పూర్వవైభోగం తీసుకురావాలని మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టింది, పాఠశాలలను ఎంపిక చేసి గ్రామాల శాఖ అధికారులకు మరియు ప్రత్యేక అధికారులను పనులు అప్పగించింది వారి నిర్లక్ష్యంతో మండలంలోని మన ఊరు మనబడి పనులు మందకొడిగా సాగుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యాన్ని తూట్లు పొడిచే విధంగా ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా మొదటి విడతలో మంజూరైన మన ఊరు మనబడి పాఠశాల పనులు నత్త నడకన సాగు తున్నాయని ప్రజలను కుంటున్నారు ప్రభుత్వ పాఠశాలలను అందంగా తయారుచేసి ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభానికి సిద్ధం కావాల్సిన పాఠశాలలు ఇంకా పనులు సాగుతూనే ఉన్నాయి, మన ఊరు మనబడి పనులను పర్యవేక్షించవలసిన అధికారులు ఇటువైపు తొంగి చూడకపోవడంతో కాంట్రాక్టర్లు తమ చేతివాటం చూపిస్తున్నారు, పర్యవేక్షణ లేక నాణ్యత మరిచి సిమెంటు రాడు కంకర నాణ్యతతో కూడిన పనులు చేయాల్సినంత సంబంధిత కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారంగా తక్కువ సిమెంటుతో ఎక్కువ ఇసుక వాడుతుడడంతో మండల పరిధిలోని రాఘవాపురం పంచాయతీలోని పాఠశాలలో గోడ పగుళ్లు పట్టాయి. ఆళ్లపల్లి మండలంలో 8 గ్రామాల్లో మంజూరైన మన ఊరు మనబడి పనులు నత్తనడకన సాగుతున్నాయి ఈ గ్రామాల్లో గత వేసవిలో పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల వారిగా ఎంపిక చేసి అధికారులను నియమించిందని ఇప్పటికీ ఎంపిక చేసిన గ్రామాల్లో సందిబంధం బోడయ్యకుండా రాగాపురం లక్ష్మిపురం పెద్ద వెంకటాపురం గ్రామాల్లో పనుల పురోగతి అంతంత మాత్రం గానే కొనసాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పాత భవనాలను కూల్చి నెలలు గడుస్తున్న కొత్త భవనాలకు ప్రారంభించకపోవడంతో మాత్రం పనులు ఇంకా ప్రారంభమే కాలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అధికారుల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదని మర్కొడ్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో పాత భవనం మరియు విద్యుత్ వైర్లు అడ్డుగా ఉండడంతో కాస్త పనులు ఆలస్యమైనయని అధికారులు తెలుపుతున్నారు ఆ విషయంపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు కూడా స్పందించలేదు. వెంకటాపురం గ్రామంలోని పాఠశాలకు సెంట్రింగ్ పెట్టి నెల రోజులైనా స్లాపుపనులలో నిర్లక్ష్యం వహిస్తున్నారు,ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై ఏఈని వివరణ కోరగా నిజంగానే మండలంలో పనులు ఆలస్యం అవుతున్నాయని, ఏజెన్సీ ప్రాంతం కావడం వలన కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం, కూలీలు లేకపోవడం వలన ఆలస్యం జరుగుతుందని అన్నారు, పనులలో నాణ్యత పాటించకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు.

అఖిల్ సాయి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ నామ, జడ్పీ చైర్మన్

మధిర, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : అమెరికాలో తుపాకీ మిస్ ఫైర్ అయినా ఘటనలో చనిపోయిన ఆర్యవైశ్య విద్యార్థి మహంకాళి అఖిల్ సాయి కుటుంబాన్ని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు , ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని వారు సందర్భంగా తెలియజేశారు.

ఎస్‌బిఐటిలో రెండవ రోజు ఫ్రెషర్స్ డే వేడుకలు

ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : ఖమ్మం ఎన్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల ఈ.సి.ఈ.,ఈ.ఈ.ఈ. విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళ వారం వేడుకగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరై జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహానగరాలకు దీటుగా విద్యార్థుల అభివృద్ధే లక్ష్యం గా తమ కళాశాల లో బోధన సాగుతుందని దీనికి కళాశాలలో విద్యార్థుల సంఖ్యే నిదర్శనం అన్నారు.వారు ప్లేస్ మెంట్ లు సాధించేందుకు పలు బహుళ జాతి కంపెనీ లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.దీనిలో భాగంగా ఇటీవల ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు సంబందించి న కంపెనీ లతో ఒప్పందం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. దీని ద్వారా ఈ కంపెనీ లలో ఎంపికైన విద్యార్థుల కు ఉద్యోగం గ్యారంటీ ఉంటుందన్నారు.అదే విధంగా సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు వచ్చేందుకు యాజమాన్యం పలు రకాల చర్యలు తీసుకుంటుందని వివరించారు.దీనితో పాటు జె. ఎన్.టి.యు.కొత్తగా బీటెక్ తో పాటు బి.బి. ఎ. కోర్స్ ను అభ్యసించేందుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. విద్యార్థులు దీనిని దృష్టిలో పెట్టుకొని మరింత ఉన్నత స్థానానికి ఎదిగేందుకు ఉపయోగించు కోవాలన్నారు. విద్యార్థులు మొదటి సంవత్సరం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు పట్టుదల తో కృషి చేయాలని సూచించారు. కళాశాల లో మంచి స్నేహితులను ఎంచుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. తద్వారా తల్లిదండ్రుల కోరిక ను నెరవేర్చే లా సమాజంలో ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రీ, ప్రిన్సిపాల్ డా.జి.రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాస రావు, ఎ కడమిక్ డైరెక్టర్లు డా. ఎ వి వి. శివ ప్రసాద్,జి. ప్రవీణ్ కుమార్,జి. సుభాష్ చందర్,డా. జె. రవీంద్ర బాబు,హెచ్. ఒ.డి.లు డా. కె.అమిత్ బిందాజ్,డా.టి.చరణ్ సింగ్,పి.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ రుణాల లబ్ధిదారుల ఎంపికలు పూర్తి చేయాలి

– మైనార్టీ జిల్లా అధ్యక్షులు యండి. యాకూబ్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 21 (మనం ప్రతినిధి) : మైనారిటీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు యండీ . యాకూబ్ పాషా మంగళవరం నాడు ఒక ప్రకటనలో అధికారులను కోరారు. జిల్లాలోని 23 మండలాల్లో, 4 మున్సిపాలిటీ లలో 70 యూనిట్లకు గాను 3, 377 మంది నిరుద్యోగ మైనారిటీలు రుణాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, జూలూరుపాడు మండలం మణుగూరు , ఇల్లందు , మున్సిపాలిటీల్లో మినహా మరే ఇతరచోట రుణాల ఎంపిక ప్రక్రియ ప్రారంభానికి నోచుకోలేదని అన్నారు. గత 6 యేండ్లుగా ప్రభుత్వం రుణాల నోటిఫికేషన్ జారీ చేయలేదన్నారు. అంతేకాకుండా, గత డిసెంబర్లో అరకొరగా రుణాలను ప్రభుత్వం ప్రకటించగా, జిల్లా లోని పలు మండలాల యంపిడీఓలు, మున్సిపల్ అధికారులు మైనారిటీ రుణాల ఇంటర్వ్యూలను నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు మైనారిటీల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి, మైనార్టీ రుణాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు.

సిసి రోడ్లు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు సంద్ర శంకుస్థాపన

సత్తుపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : గత ప్రభుత్వాలలో జరిగిన అభివృద్ధిని నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పురోగతిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో డీఎంఫీటీ, ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరు అయిన 70 లక్షల రూపాయల సి.సి రోడ్లు, 25 లక్షలు రూపాయలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంగళవారం సత్తుపల్లి శాసనసభ్యులు సంద్ర వెంకట వీరయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్యకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మేళతాళాలతో కోలాహలంగా ఘన స్వాగతం పలికి, బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నారాయణపురం గ్రామంలో 70% సిసి రోడ్లను తను ఎమ్మెల్యేగా నిర్మాణం జరిగినట్లు తెలిపారు. ఎస్సీలు శుభకార్యాలు, సమావేశాలు జరుపుకోవడానికి సౌకర్యార్థం 25 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేపడుతున్నట్లు, అతి త్వరలోనే ప్రారంభోత్సవం కూడా చేసుకుంటామని ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య అన్నారు. పని చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని, ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఆత్మ చెర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, ఎంపీటీసీ తుంబూరి కృష్ణరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మందపాటి వెంకటరెడ్డి, సర్పంచ్ దేశిరెడ్డ రంగారెడ్డి, గ్రామపచాయితీ సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

– కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : మండలం కేంద్రంలోని పలు సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం శంకుస్థాపన చేశారు.అనంతరం కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీటీసీ ఐలూరి కృష్ణారెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సున్నం లలిత, జడ్పిటిసి భారత్ లావణ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు,సర్పంచ్ బోడా పద్మ,ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు,ఇటుకల హరి,రుంజా నాగు నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఎస్పీ

– పోలీస్ స్టేషన్ కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి
– విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు
– ఎస్పీ డా.వినీత్.జి
– మణుగూరు సింగరేణి ఇల్లందు క్లబ్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఎస్పీ

మణుగూరు, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
జిల్లాలోని పోలీసు అధికారులందరితో ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ మణుగూరులోని సింగరేణికి చెందిన ఇల్లందు క్లబ్ నందు నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ రకాల సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ,వారికి న్యాయం చేకూర్చే విధంగా భరోసా కల్పించాలని అన్నారు.బాధితుల సమస్యలను తెలుసుకొని వెంటనే స్పందించి,విచారణ చేపట్టి అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలియజేసారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని సమస్యాత్మక వ్యక్తులు రౌడీ షీటర్ల కదలికలను నిత్యం గమనిస్తూ, వారిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘవిద్రోహక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బ్లూకోల్ట్స్,పెట్రోలింగ్ వాహనాలను అన్ని ప్రాంతాల్లో తిరిగేలా చూడాలని కోరారు.నేర ఛేదన,నేరాలను అదుపు చేయడంలో భాగంగా ప్రతీ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.మహిళలు,విద్యార్థినులకు షీ టీమ్స్ ఆవశ్యకతను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.గంజాయి,మట్కా,బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసి చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్టికల్స్ వారీగా అధికారులు,సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలియజేశారు.

రైతుల శ్రేయస్సుకు అధిక మొత్తం ఖర్చు చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

– రైతువేదికలతో వ్యవసాయంలో నూతన విధానాలు రావాలి
– రైతువేదికలు ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ

కారేపల్లి రూరల్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
భారతదేశంలోని రాష్ట్రాలా రైతుల శ్రేయస్సు కోసం అధిక మొత్తంలో ఖర్చు చేసే ప్రభుత్వం టిఆర్ఎస్ అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్, వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి, అప్పాయగూడెం, రోట్టమాకురేవు గ్రామాలలొని రైతువేదికలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 65 వేల కోట్ల రూపాయలు రైతుల కోసం ఖర్చు పెడుతుంటే ఇప్పటికేమండలంలొ 140 కోట్ల రైతు బందు, 8కోట్ల రైతు భీమా, జిల్లాలొ 3103కోట్ల రైతు బందు, 206కోట్ల రూపాయల రైతు భీమాను ప్రభుత్వం అందచేసిందన్నారు. ఇంటి పెద్ద అంటే ఆ కుటుంబాన్ని ఏవిధంగా కావాలిసిన అన్ని కష్టనష్టాలు భరిస్తాడొ కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలొని ప్రజలందరిని కుటుంభ సభ్యులుగా బావించి అడగకుండానే వారి కష్టాలలొ తోడు నిలిచే విధంగా సంక్షేమ పథకాలు వర్తింపచేస్తున్నాడన్నారు. యావత్ దేశంలొ ఏ ప్రభుత్వం కూడా రైతుల కోసం ఇంత మొత్తంలొ వెచ్చించలేదన్నారు. వరి అన్నం తింటే పండుగలా బావించే తెలంగాణ రాష్ట్రాన్ని నేడు యావత్ దేశంలొ వరి అధికంగా పండించే రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్కే దక్కుతుందన్నారు. రైతుబందు, భీమా, ఉచిత విద్యుత్, ఎరువులు, యంత్రాల పంపిణీ లాంటివి అందచేస్తూ రైతే రాజు అన్న మాటలు కేసిఆర్ నిజం చేశాడన్నారు. గ్రామాలలొ రైతులందరూ ఈ రైతువేదికలొ తమ వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని, అందుకు అవసరమైన అధికార బృందం సైతం ఎల్లప్పుడు అందుబాటులొ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలొ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, స్థానిక సర్పంచ్లు బాణోత్ బన్సీలాల్, అజ్మీరా అరుణ, ఈసం అరుణ, ఎంపిపి మాళోత్ శకుంతల కిశోర్, జడ్పిటిసి వాంకుడోత్ జగన్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్రావు, సోసైటీ చైర్మన దుగ్గినేని శ్రీనివాస్రావు, ధారావత్ మంగిలాల్, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు ధారావత్ పాండ్యా నాయక్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు భూక్యా రంగారావు, దిశ కమిటీ సభ్యులు బాణోత్ కుమార్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, నాయకులు ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషతోనే సకల విజయాలు

– ప్రముఖ కవి, రచయిత అట్లూరి ఉద్ఘాటన...

ఖమ్మం, ఫిబ్రవరి 21 (మనం బ్యూరో) :
అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవ సందర్భంగా యన్.యస్.పి కాలనీలోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ప్రాచార్యులు చావా.జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అట్లూరి.వెంకటరమణ మాట్లాడుతూ అమ్మ ఒడిలో నేర్చుకున్న ఉంగా భాషే స్వచ్ఛమైనదని అమ్మ క్షీరధార నుండి వర్షించిన అమృతధార మన తెలుగు భాష అన్నారు.ప్రపంచ ప్రసిద్ధ శాస్త్ర విజ్ఞాన సాంకేతిక మేధావులు,కవులు రచయితలందరూ అమ్మ భాషలో అపార నైపుణ్యంతోనే ఎదిగి ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. మనలోని భావోద్వేగాలకు అక్షర రూపాన్ని ఇవ్వడమే కవిత్వానికి పునాదని ,మనలో కలిగే సంతోషం,బాధ,ఉద్వేగం,ఆక్రోశాలనే వివిధ భావనల సమాహారంగా భాష పరివర్తనం చెంది మన నుండి వివిధ సాహిత్య ప్రక్రియలను పలికిస్తుందన్నారు. బ్రతుకు తెరువు కోసం బ్రతుకిచ్చిన అమ్మ భాషను నిర్లక్ష్యం చేయరాదని ఉద్బోధించారు...వివిధ కవుల కవిత్వాన్ని పరిచయం చేస్తూ వారు ఎలాంటి సందర్భంలో ఆ భావాలను పలికించారో రాయటానికి అవి ఎలా ప్రేరేపించాయో కవితలను,పద్యాలను,పాటలను ఉదహరించారు.ప్రపంచంలో ఏ బిడ్డ అయినా తనలోని ప్రతి భావాన్ని తన మాతృభాషలోనే మననం చేసుకుని పరాయి భాష మాట్లాడతారని కాబట్టి మాతృభాష మాత్రమే మనకు జీవితాన్ని ఇచ్చే ఏకైక ఆయుధమన్నారు..ఇక నుండి మాతృభాషకు ప్రాధాన్యతనిస్తూ తమ విద్యా జీవితంలో రాణిస్తామని విద్యార్థినులతో అట్లూరి ప్రతిజ్ఞ చేయించారు..తెలుగు భాషలో నిర్వహించిన కవిత్వం, వ్యాసరచన,వక్తృత్వ పోటీల్లో విజయం సాధించిన యన్.మనీషా, ద్వితీయ సంవత్సరం,శృతి,మనీషా,నవ్య ప్రథమ సంవత్సర విద్యార్థినులకు బహుమతులను అందించారు..ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,కళాశాల బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్ర మహబూబాబాద్, డోర్నకల్ ఇన్చార్జ్గా

'టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

భద్రాద్రి కొత్తగూడెం,
ఫిబ్రవరి 21 (మనం ప్రతినిధి) :
హత్ సే హత్ అభియాన్ జొడో యాత్ర లో భాగంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ మహబూబాద్ మరియు డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ గా నియమిస్తూ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమముగా నిర్వర్తించి హత్ సే హత్ అభియాన్ జోడో యాత్రను భారీ జన సేకరణతో విజయవంతం చేస్తానని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు.

మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపును నిలిపి వేయాలి

– సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి డిమాండ్

నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
గ్రామాలలో వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్టార్టర్ల తొలగింపును ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్టార్టర్ల తొలగింపు కార్యక్రమాన్ని నిరసిస్తూ సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్తు ఏఈ రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ సాగు నిమిత్తం 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని చెప్పి నేడు విద్యుత్ ఆదా పేరుతో మోటార్ల స్టార్టర్లు తొలగించడం దారుణం అన్నారు. రైతులకు నాణ్యమైన కరెంటును అందించకపోగా ప్రస్తుత ప్రభుత్వ చర్య వల్ల యాసంగి సీజన్లో రైతులు సాగుచేసిన లక్షలాది ఎకరాలలో పంటలకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని స్థితిలో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో రైతు ప్రభుత్వం గొప్పలు చెబుతున్న టిఆర్ఎస్ రైతు శ్రేయస్సు కోసం విద్యుత్తు మోటార్ల స్టార్టర్లు తొలగింపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేనియెడల రైతులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

త్రివేణిలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సంబరాలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
ఈరోజు అనగా ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని ప్రపంచంలో ఎన్ని భాషలు ఉన్న ఎవరి మాతృభాష వారికి చాలా గొప్పదని ,ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృభాష లో ప్రావీణ్యం చాలా అవసరమని, మాతృభాష తెలియని వారికి ఇతర భాషలను నేర్చుకోవడం చాలా కష్టమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మాతృభాషను మర్చిపోరాదని ఇతర భాషలు ఎన్ని నేర్చుకున్నా మాతృభాష స్థానం ఎప్పుడూ గొప్పదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాలల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్‌కు కళాబంధు అవార్డు

– తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 21 (మనం ప్రతినిధి) :
భద్రాద్రి కొత్తగూడెం కళామతల్లి ముద్దుబిడ్డ ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ కు కళాబంధు అవార్డు ప్రధానం చేసారు. హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో పల్లవి చరణ్ మ్యూజిక్ అకాడమీ వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆచార్య డాక్టర్ మద్దెలకు ఈ అవార్డు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం గర్వించదగిన గొప్ప కళాకారుడు బహుముఖ ప్రజ్ఞాశాలి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అని ప్రశంసించారు. గత 30 సంవత్సరాలుగా సాహిత్య సాంస్కృతిక కళా రంగాలలో తనదైన శైలితో ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి తన స్వంత ఖర్చులతో సాంస్కృతిక సాహిత్య కళ రంగాలకు సంబంధించిన ఎన్నెన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తూ కళ కళ కోసం కాదు ప్రజల కోసం అన్న శ్రీశ్రీ నానుడిని వాస్తవం చేస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్ రికార్డును సొంతం చేసుకుని కళలను ప్రోత్సహిస్తూ కళాకారులను ఆదుకుంటూ సామాజిక చైతన్యం కోసం సామాజిక హితం కోసం పాటుపడుతూ అభాగ్యులను అన్నార్తులను అనాధలను ఆదుకోవడంలోనూ నేను సైతం అంటూ ఎప్పుడూ ముందుండే బహుముఖ ప్రజ్ఞాశాలి అభ్యుదయ కళాసేవ సమితి జిల్లా అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మన తెలంగాణ రాష్ట్రం గర్వించదగిన గొప్ప కళాకారుడని సామాజిక సేవ తత్పరుడని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఉద్ఘాటించారు. ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ను పూలమాలలు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి కళాబంధు మేమంటోను ప్రధానం చేశారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ కళాబంధు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, మరియు గౌరవ అతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ పర్సనల్ మరియు కళాపోషకులు అందెల ఆనందరావు ఐదు లక్షల మొక్కలు నాటిన ఘనాపాటి రవీందర్, పల్లవి చరణ్ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు సంగీత దర్శకులు మధుర గాయకులు రమణారెడ్డి, త్యాగరాయ గాన సభ అధ్యక్షులు జనార్ధన మూర్తి ఆదర్శ ఫౌండేషన్ అధ్యక్షులు నిరంతర సేవా తత్పరులు కుసుమ భోగరాజు వ్యాపారవేత్త ఎల్ పి రావు సినీ నటులు టీ ధనరాజ్, సినీ కొరియోగ్రాఫర్ రామన్న, వ్యాఖ్యాత, తులసీరామ్ గాయనీమణులు లలితారావు, రేవతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

గౌరవ డాక్టరేట్ పొందిన కల్లూరు వాసి

కల్లూరు, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన డాక్టర్ దామాల దయాకర్ సతీమణి సుజాతకు గౌరవ డాక్టరేట్ లభించింది. ప్రస్తుతం ఆమె మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ ఒప్పంద అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ హరి ఓం పర్యవేక్షణలో ఆమె భారతదేశంలోని కంపెనీల విలువ పెంచటంలో కార్పొరేట్ గవర్నెన్స్ యొక్క పాత్ర అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంథం సమర్పించారు. దీంతో జార్ఖండ్ రాష్ట్రంలోని రాధా గోవింద్ విశ్వవిద్యాలయం నుంచి పూరేటి సుజాతకు డాక్టరేట్ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఏ ఎల్ ఎన్ శాస్త్రి , అధ్యాపకులు ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అంబేద్కర్ నగర్ కి చెందిన దంపతులు ఇరువురు గౌరవ డాక్టరేట్లు పొందటం ఎంతో ఆనందంగా ఉందని స్థానికులు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. భవిష్యత్తులో మరెన్నో గౌరవప్రదమైన అర్హత సాధించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

కరెంట్ లైన్‌మెన్‌ను అడ్డుకున్న రైతులు

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్):
మండల పరిధిలోని రాజుపాలెం ,నారాయణపురం గ్రామ రైతులు తమ విద్యుత్ మోటార్లకు అమర్చుకున్న ఆటోమేటిక్ స్విచులను తొలగిస్తున్న విద్యుత్తు లైన్ మాన్ చర్యలకు వ్యతిరేకంగా రైతులు నిరసన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల రైతులు తమ వ్యవసాయమోటార్ లకు అమర్చుకున్న ఆటోమేటిక్ స్విచ్ మీటర్స్ తీసివేయాలని ప్రకటించింది.దీని కారణగానే కరెంట్ లైన్ మెన్ ఆటో మేటిక్ స్విచులు తీస్తుండగా మంగళవారం నారాయణ పురం మరియు రాజుపాలెం రైతులు అడ్డుకున్నారు. రైతులు ఈ ఆటోమెటిక్ స్విచ్ మీటర్స్ తీసివేయడం ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు రాజుపాలెం ఎంపీటీసీ ధోమందుల సామేలు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వ్యవసాయ సాగునీరు మోటార్ లకు ఆటోమేటిక్ స్విచ్లు ఉన్నాయి. దీని ద్వారా ఈ రోజు వరకు రైతులు పంటలు బాగా పండించుకున్నరు. మరి ప్రభుత్వం ఎందుకు ఆటమేటిక్ స్విచులు తీసివేయాలని ఆలోచన చేస్తుందో అర్థం కావటం లేదని అన్నారు. రైతులలో ప్రతి ఒక్కరికి నాలుగు లేదా ఐదు మోటర్లు ఉన్నాయి. ప్రభుత్వం వారు ఆటోమేటిక్ స్విచులు తీయడం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు గురిగానున్నారని అన్నారు కరెంటు గంటకు మూడు లేదా నాలుగు సార్లు తీయడం వెయ్యడం జరుగుతుంది. దీని కారణంగా రైతులు ప్రతి ఒక్కరు మోటర్ దగ్గరకు వెళ్లి ఆన్ చేయవలసి వస్తుంది. ఇలా ఈ విధముగా కరెంటు వచ్చినప్పుడు పోయినప్పుడుప్రతి సారి రైతులు మోటార్ దగ్గరకు వెళ్లి ఆన్ చేయాల్సి వస్తుంది.దీని కారణంగా రైతులు ప్రతి సారి వెళ్లడానికి వీరు నిరుత్సాహ పడుతున్నారు. అలాగే కొంతమంది రైతులు దీని కారణంగా పంట పొలాలు ఎండిపోతున్నాయి. ఇందువలన ఈ ఆటోమేటిక్ స్విచ్లు మీటర్స్ తీసివేయడం ఆపాలని రైతులు ప్రభుత్వం వారిని కోరుతున్నారు.అలాగే ప్రభుత్వం వారు రోజుకు 24 గంటలు కరెంటు ఇస్తామని తెలిపారు.కానీ రైతులు తమకు రోజుకు 24 గంటలు కరెంటు ఇవ్వకపోయినా రోజుకు 9 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇస్తే చాలు అని అంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం ఎంపీటీసీ దోమందుల సామేలు, నారాయణపురం సర్పంచ్ బూసుపల్లి వెంకటరెడ్డి , సింహాద్రి వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వర రెడ్డి, అంబటి నాగేశ్వర్ రెడ్డి, యరమల రాజశేఖర్ రెడ్డి, పామర్తి పండు, కన్న రామకృష్ణ మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా బిఆర్ఎస్

– ఇన్సూరెన్స్ రెండు లక్షల చెక్ అందచేత



కారేపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : టిఆర్ఎస్ అభివృద్ధి పొరలతో రాష్ట్ర ప్రజలకే కాకుండా పార్టీ జెండా మోసిన ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకొని అండగా నిలబడుతుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. మంగళవారం రైతు వేదికల ప్రారంభోత్సవం నిర్వహించిన సందర్భంగా రోట్టమాకురేవులో మండల అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన జర్పుల వీరన్న సుమారు 10 నెలల క్రితం విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. వీరన్నకు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో భార్య కవితకు సభ్యత ఇన్సూరెన్స్ .2 లక్షల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ సంక్షేమ ఫలాలు అందే విధంగా సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మరోమారు సీఎంగా కేసీఆర్ ని చూడాలని తద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని, దీనికి ప్రజలందరూ సహకరించాలని పేర్కొన్నారు. పార్టీని నమ్ముకున్నవారికి అండగా నిలుస్తుందని తెలపడానికి టిఆర్ఎస్ అందిస్తున్న భీమా పథకం నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మధిర, ఫిబ్రవరి 21 (మనం న్యూస్):
పలు వైద్యశాలల్లో చికిత్స చేయించుకొని ఆర్థిక ఇబ్బందులతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కి సిఫార్సు చేసుకోగా మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్ చేతుల మీదుగా అందజేశారు. ఆర్ . శిరీష చిలుకూరు– 22,500రూ ఎస్ సాయికుమార్ చిలుకూరు– 24,000రూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పొందారు.ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు,మధిర నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మధిర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,పారుపల్లి విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు,ఆదిమూలం శ్రీనివాసరావు, మాగం ప్రసాద్, బెనర్జీ మొదలగు వారు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ మధిర గోల్డ్ ఆధ్వర్యంలో తోపుడు బండ్లు వితరణ

మధిర, ఫిబ్రవరి 21 (మనం న్యూస్):
మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ మధిర గోల్డ్ వారి ఆధ్వర్యంలో పబ్బతి రవికుమార్ జన్మదినం సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో మధిర పట్టణంలోని వీధి వ్యాపారస్తులకు తోపుడు బండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి లయన్ కుంచం కృష్ణారావు, ఉపాధ్యక్షులు లయన్ వనమా కిరణ్ కుమార్, లయన్ వంగవీటి రాజశేఖర్, ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, మాజీ అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు, కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అధ్యక్షులు కపిలవాయి జగన్మోహనరావు కాజా చక్రధర్ రావు, వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాత పాల్వంచలో చింతలచెరువు కట్టపై రూ.10 కోట్ల వ్యయంతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం

– బంగారు జాల కాజ్‌వేకు రూ. 8 కోట్లు

– కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
పాత పాల్వంచలోని చింతలచెరువు కట్టపై 10 కోట్ల రూపాయల వ్యయంతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టనున్నామని కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచలో మంగళవారం వనమా నీటిపారుదల శాఖ,మున్సిపల్ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా వనామా మాట్లాడుతూ పాత పాల్వంచ పెట్రోల్ బంక్ నుండి కొమ్ముగూడెం వరకు 50 అడుగుల వెడల్పుతో చింతల చెరువు కట్టను విస్తరించనున్నామన్నారు.కట్ట మొత్తం బీ.టీ రోడ్డుతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ మినీ ట్యాంకుబండ్ లో డివైడర్,సెంట్రల్ లైటింగ్,రైలింగ్,రివిట్ మెంట్,టైల్స్ వంటి సదుపాయాలు కల్పించనున్నామన్నారు.మహిళల కొరకు బతుకమ్మ ఘాట్ నిర్మించనున్నామన్నారు. సందర్శకులు విశ్రాంతి తీసుకోవటానికి 3 బ్యాంబు హట్ లు నిర్మించనున్నామన్నారు. పబ్లిక్ టాయిలెట్స్,గ్రీనరీ,వాకింగ్ ట్రాక్, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయనున్నామన్నారు.

రూ. 8 కోట్లతో బంగారుజాలు వద్ద కాజ్ వే నిర్మాణం :
రూ. 8 కోట్ల వ్యయంతో పాత పాల్వంచ మురేడు వాగుపై బంగారుజాలకు కాజ్ వే నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. నిధులు మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,ఇరిగేషన్ ఇ.ఇ.బి.అర్జున్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్,డి.ఇ మురళి,ఇరిగేషన్ డి.ఇ.ఎం.రాణి,ఎ ఇ.డి. సరస్వతి, జె ఇ.మంగు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చా శ్రీనివాసరావు,మాజీ కౌన్సిలర్ కొత్వాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎస్వీఆర్కె ఆచార్యులు,మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి,మహిపతి రామలింగం,కాల్వ ప్రకాశరావు,బండి చిన్న వెంకటేశ్వర్లు,దాసరి నాగేశ్వరరావు,కొత్తపల్లి సోమయ్య,నవభారత్ ఆనంద్ పాల్గొన్నారు.

రేగా పర్యటన విజయవంతం చేయండి...

– సర్పంచుల సంఘం అధ్యక్షుడు పాయం నరసింహారావు..

– రూ. 2 కోట్ల 74 లక్షల పనులకు శంకుస్థాపన.

కరకగూడెం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్):

అభివృద్ధి ప్రదాత నిరంతర శ్రామికుడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ ఏజెన్సీ ఆదివాసీల పాలిట దైవంగా పిలవబడే ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక శాసనసభ సభ్యులు రేగా కాంతారావు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేయుచున్న సందర్భంగా మండలంలో ఉన్న మండల నాయకత్వం సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు వార్డు మెంబర్లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చిరమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్, కరకగూడెం సర్పంచుల సంఘం అధ్యక్షుడు, పాయం నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉదయం 10 గంటలకు కన్నాయిగూడెం గ్రామపంచాయతీ రోడ్డుకు 21 లక్ష రూపాయల గల పనులకు శంకుస్థాపన చేసి అక్కడినుండి చిర్రమళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని రాయనపేట కవులూరు రోడ్డుకు, రెండు కోట్ల 34 లక్షల పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం తుమ్మలగూడెం బిటి రోడ్డుకు ఇరవై ఒక్క లక్ష పనులకు శంకుస్థాపన, చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మోడీ పాలనలో చట్టబద్ధమైన అవినీతి

– అదానీది అతి పెద్ద ఆర్థిక నేరం

– సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

కారేపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
మోడీ పాలనలో అవినీతిని చట్టబద్ధమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్లో సోమవారం కార్మిక కర్షక సదస్సు తలారి దేవప్రకాశ్ అధ్యక్షతన జరిగింది. ఈసదస్సులో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ 75 ఏండ్ల ప్రజాస్వామ్య భారతావనిలో బీజేపీ 8 ఏండ్ల పాలనలో అత్యంత అవినీతి, అతి పెద్ద ఆర్థిక నేరాలు వెలుగు చూశాయన్నారు. కార్పొరేట్ దోపిడి, మతతత్వాన్ని డబల్ ఇంజన్గా చేసుకుని బీజేపీ పాలన సాగిస్తుందని విమర్శించారు. మోడి పాలన అంతా తన కార్పొరేట్ మిత్రుల కోసమే సాగిస్తున్నారని, విదేశీ పర్యటనలు సైతం వారి కోసమే చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆదానీ అక్రమాల పుట్టపై విచారణ సాగకుండా, మీడియాలో కథనాలు రాకుండా ప్రభుత్వరంగ సంస్థలను ఉసికొల్పుతూ భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. ప్రధాని మోడీ నీతివంతుడైతే ఆదానీ కుంభకోణంకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, సిటింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల జీవనోపాధిని దెబ్బతీసే అనేక ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. ఉపాదీ హామీపథకం నిర్వీర్యం, రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు, విద్యుత్ సవరణ బిల్లు, గ్యాస్, ఎరువుల సబ్సీడీలు కుదింపు వంటి చర్యలు తీసుకుంటుందన్నారు. బీజేపీ విధానాలు, సిద్ధాంతాలు దేశ ప్రయోజనాలకు మంచివి కావన్నారు. రాజకీయ లబ్ధికోసం కుల, మతాల మధ్య చిచ్చురేపటమే బీజేపీ దాని అనుబంధ సంస్థల ఏజెండా అని అన్నారు. దేశానికి ప్రమాదకారిగా మారిన బీజేపీకి అడ్డుకట్టవేయటానికే సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలులో అలసత్వం ఉందని, దానిని పదిలించుకోక పోతే ప్రజా వ్యతిరేకత చవిచూడీల్సి వస్తుందని హెచ్చరించారు. రుణమాఫీ, రైతు బంధు, దళితబంధు, గిరిజన బంధు, గ్రామపంచాయతీలకు నిధులు విడుదల వంటిని అసంపూర్తిగా నిలిచాయన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంకోసం పాదయాత్రలకు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రమేష్, భూక్యా వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, బాలాజీ, మండల కార్యదర్శి కే.నరేంద్ర, సర్పంచ్ హలావత్ ఇందిరాజ్యోతి, ప్రజాసంఘాల నాయకులు పండగ కొండయ్య, ఎల్లెబోయిన రాధా, జీ.నర్సింహారావు, జీ.వెంకటేశ్వర్లు శోభన్బాబు, మన్నెం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

పామాయిల్, కొబ్బరి తోటలను సందర్శించిన పర్యావరణ ఆడిటింగ్ బృందం

ములకలపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
దీర్ఘకాలిక పంటలైన పండ్లు మరియు అటవీ జాతి మొక్కలను సాగుచేస్తున్న రైతులకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఐక్యరాజ్యసమితి ఇస్తున్న కార్బన్ క్రెడిట్స్ నగదు ప్రోత్సాహకాలను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతులందరికీ ద పయనీర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలోని జికేఎఫ్ అగ్రో ఫారెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ భద్రాచలం వారు అందిస్తున్న విషయం పాఠకులందరికీ విధితమే. ఇందులో భాగంగా పర్యావరణ ఆడిటింగ్ బృంద సభ్యులైన శీతల్ మరియు అపర్ణ ములకలపల్లి మండలంలోని కొన్ని గ్రామాలలోని రైతు క్షేత్రాలను సందర్శించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేయబడిన రైతు సమావేశంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు భవిష్యత్ తరాలకు కూడా మంచి ఆరోగ్యాన్ని , ఆదాయాన్ని ఇచ్చేటువంటి ఇలాంటి పథకాన్ని ములకలపల్లి మండలంలో అమలు చేయటాన్ని ఆనందించడంతోపాటు , అదృష్టంగా భావిస్తు, ఈ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు మహిళలు నిరుద్యోగ యువతీ యువకులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆమె అన్నారు.అనంతరం ఎఓజ సంస్థ తరఫున టెక్నికల్ హెడ్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ కార్బన్ క్రెడిట్స్ ప్రోత్సాహకాలు పండ్ల మరియు అడవి జాతి మొక్కలను సాగు చేస్తున్న రైతులు మాత్రమే అందుకునే అవకాశం ఉండేదని, మా సంస్థ చేసిన నిర్విరామ కృషి ఫలితంగా ఇక నుండి పామాయిల్, కొబ్బరి , తాటి, ఈత వంటి మొక్కలను సాగు చేస్తున్నటువంటి రైతులు కూడా ఈ ఫలాలను అందుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ములకలపల్లి మండలం వేదికగా ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది అని ఆయన అన్నారు. ఖీఖీ స్టేట్ కోఆర్డినేటర్ ఎర్ర కృష్ణ మండలంలో అర్హులైన ప్రతి ఒక్క రైతు తమ ప్రతినిధులను అయిన రాంబాబు మరియు బాబురావు లను కలిసి తమ వివరాలను ఈ ప్రాజెక్టులో నమోదు చేసుకోవాల్సిందిగా కోరటం తో పాటు, ఏప్రిల్ లోపు నమోదవుతున్న రైతులందరికీ కూడా త్వరలో ఈ కార్బన్ నగదు ప్రోత్సాహకాలు అందనున్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ బృంద సభ్యులతో పాటు, గ్రామస్తులు, ములకలపల్లి మండల కార్బన్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ అయిన రాంబాబు, బాబు రావు లు, మండల ఆదర్శ రైతులైన కృపాకర్ రావు, ప్రభాకర్ రావు, కృష్ణారావు, వెంకన్న మరియు సత్యనారాయణ ,సంస్థ ప్రతినిధులు రవితేజ, సతీష్ పాల్గొన్నారు.

మున్సిపల్ శానిటేషన్ వర్కర్లకు కొబ్బరినూనె, సబ్బులు పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 21 (మనం ప్రతినిధి) :
మున్సిపల్ శానిటేషన్ వర్కర్లకు, కొత్తగూడెం మున్సిపాలిటీ చైర్మన్ కాపు సీతాలక్ష్మి కమిషనర్ రాహూలు మంగళవారం కొబ్బరినూనె మరియు సబ్బులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ,
కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు , జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల ప్రకారం కొత్తగూడెం పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 35 మంది పర్మినెంట్,175 మంది అవుట్ సోర్సింగ్ మొత్తం 209 మంది వర్కర్లకు కొబ్బరినూనె సబ్బులు
పంపిణీ చేసినట్లు కాపు సీతాలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ దామోదర్, వివిధ వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ యల్.వి సత్యనారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, మున్సిపల్ శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవంతో జీవించేందుకు అవకాశాలు కల్పనకు కృషి చేస్తా

– జిల్లా కలెక్టర్ అనుదీప్

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 21 (మనం ప్రతినిధి) :
దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించేందుకు అవకాశాలు కల్పనకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మంగళవారం ఐడిఓసిలో మహిళా శిశు సంక్షేమ దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల హక్కులు, సంక్షేమంపై కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులకుసమాజంలో సమాన హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ఐడిఓసి గేటు నుండికార్యాలయం వరకు వచ్చేందుకు దివ్యాంగుల పడుతున్న ఇబ్బందులను గమనించిన కలెక్టర్ ఉచిత బ్యాటరీ ఆపరేటెడ్ వాహనం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సదరం ధృవీకరణ పత్రాలు జారీ కొరకు నమోదుచేసుకున్న 700 మంది దివ్యాంగులకు సదరం ధృవీకరణ పత్రాలు జారీ చేయు విధంగా చర్యలు తీసుకుంటామనిచెప్పారు. మండల వారిగా జాబితా సిద్ధం చేయాలని డిఆర్డిఓకు సూచించారు. రెండు పడక గదులు, ప్రభుత్వంఅమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, జడ్పీ ద్వారా వచ్చే నిధులలో 5 శాతం కేటాయించు విధంగా చర్యలుతీసుకుంటామని చెప్పారు. ఓబియంయంఎస్ ద్వారా సహాయ ఉపకరణాలు, బ్యాంకుల ద్వారా రుణాలు, ఈ పాస్ద్వారా ఉపకార వేతనాలమంజూరుకు దరఖాస్తు చేయుటకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంక్షేమఅధికారికి సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఈసిఐఎల్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో 408 బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిళ్లు మంజూరు చేశామని, మిగిలిన 204 సైకిళ్లు మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండల కార్యాలయాల్లో దివ్యాంగుల కొరకు ర్యాంపులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆసక్తి ఉన్న రంగాలను సద్వినియోగంచేసుకుని జీవనోపాధులను సాధించేందుకు వీలుగా ట్రస్టు ఏర్పాటు చేయాలని, అర్హులైన దివ్యాంగులకు అంత్యోదయ కార్డులు జారీ చేయాలని దివ్యాంగులు కోరగా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైళ్లు, బస్సుల్లో ప్రయాణించేందుకు దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో ఇతరులు కూర్చుంటున్నారని, తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పగాచర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. చదువుకునే వారికే కాకుండా ఇతరులకు కూడా బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు మంజూరు చేయాలని చేసిని విజ్ఞప్తికి ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. ఉపాధిహామిపథకం పనుల్లో దివ్యాంగులకు అనుకూలమైన పనులు కల్పించు విధంగా చర్యలు తీసుకుంటామని సర్యులర్ జారీచేస్తామని చెప్పారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై 155326 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయాలని ఆయనసూచించారు. ఇప్పటి వరకు సదరం, ఆసరా పించన్లు మంజూరు చేయాలని 120 మంది టోల్ ఫ్రీ నెంబరుకు పిర్యాదుచేశారని, వాటిలో 110 పరిష్కరించారని 10 సమస్యలు పరిష్కరించాల్సి ఉన్నట్లు చెప్పారు. పరిష్కరించిన 110పిర్యాదులపై సమగ్ర నివేదికలు అందచేయాలని ఆయన సంక్షేమ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లెనీనా, డిఆర్డిఓ మధుసూదన్రాజు, జడ్పి సిఈఓ విద్యాలత, ఎస్సీఅభివృద్ధి అధికారి అనసూర్య, బిసి సంక్షేమ అధికారి సురేందర్, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, విద్యాశాఖ ఏసిజి మాధవరావు, సియంఓ సైదులు,కమిటి సభ్యులు గుండపనేని సతీష్, సాయిరాం, సత్తిబాబు, కె.వీరబాబు, హరి, బి నరేష్, సర్వయ్య, బాలక్రిష్ణ.జి. రామలింగారెడ్డి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలలో యాంటిబయాటిక్ ఇంజెక్షన్స్ అందుబాటులో ఉంచాలి

కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 21 (మనం ప్రతినిధి) :
పిహెచ్ సి లలో యాంటిబయాటిక్ ఇంజక్సన్స్ అందుబాటులో ఉంచాలని సి పి ఐ యం యల్ న్యూడెమోక్రసి మండల కార్యదర్సి ఏదులాపురం గోపాలరావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఎ ఎస్ పి) జిల్లా అద్యక్సులు తెల్లం నరసింహారావు దొర డిమాండ్ చేసారు. పిహెచ్ సి లలో యాంటిబయాటిక్ ఇంజక్సన్స్ అందుబాటులో ఉంచాలని కోరుతూ సి పి ఐ యం యల్ న్యూడెమోక్రసి ఆద్వర్యంలో జూలూరుపాడు పిహెచ్ సి లో వైద్యురాలు ప్రదీప్తి కి వినతిపత్రం అందచేసారు. గిరిజన ప్రాంతంలో విష జ్వరాలు,టైపాయిడ్,మలేరియా జ్వరాలు వచ్చి పేదప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. యాంటిబయాటిక్ ఇంజక్సన్స్ అందుబాటులో లేకపోవడంతో బయట మందులషాప్ లలో కోనవలసిన పరిస్థితి ఏర్పడిదని, దీంతో పేద రోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని,ప్రభుత్వం అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో ఏఐకెఎంఎస్ మండల కార్యదర్సి వల్లోజి రమేష్, పివైఎల్ జిల్లా నాయకులు రాయల సిద్దు తదితరులు పాల్గోన్నారు.

శిశు మందిర్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

భద్రాచలం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాచలం మహిళా సభ్యులు నిర్వహించుకునే కిట్టి పార్టీ ద్వారా సేకరించిన నగదు నుండి 12 వేల రూపాయల విలువైన 40 దుప్పట్లను ఈరోజు సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శిశుమందిర్ నిర్వాహకులు మరియు కెమిస్ట్ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణను మోసం చేస్తున్న కేసీఆర్‌కు ఓట్లు అడిగే అర్హత లేదు

– దేశాన్ని అమ్ముతున్న మోడీకి తగిన బుద్ధి చెప్పాలి – తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో కేంద్రంలో కాంగ్రెస్ సహకారంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణను తన మాయమాటలతో నిత్యం ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు రానున్న ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ హాత్సేహాత్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని ముజ్జుగూడెం, అనాసాగరం, సదాశివపురం, నాచేపల్లి తదితర గ్రామాలలో ఆయన పాదయాత్ర చేపట్టారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను నేడు కేంద్ర రాష్ట్రాలలో బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ వయాయంలోనే ప్రజలకు మేలు జరిగిందని ప్రతి సామాన్య ప్రజానీకానికి ప్రభుత్వం నుంచి లబ్ధి జరిగిందని అన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ హయాంలో ఆదాయ వనరులుగా నిలబెట్టిన ఆస్తులను, సంస్థలను, పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేస్తూ దేశాన్ని అప్పులు పాలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ తన మాయమాటలతో ప్రజలను నిత్యం మోసం చేస్తూ ప్రభుత్వ ధనాన్ని తన పేరుతో తన కొడుకు, అల్లుడు, కుమార్తె, మనుమడు మనుమరాలు పేరుతో అప్పనంగా దోచుకుంటూ లూటీ చేస్తున్నారన్నారు. దేశాన్ని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపిన, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జర్రిపోతుల అంజని, జంగం లక్ష్మీనారాయణ, సైదారెడ్డి, ఎండ్రాతి రిషికేష్, కుక్కల హనుమంతరావు, ఎడవల్లి నాగరాజు, తోళ్ళ బుచ్చాలు, యాతాకుల శ్రీనాథ్, సూరేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

సాధించేటప్పుడు అండగా ఉన్నారు... అభివృద్ధికి సైతం అండగా నిలవండి

– మాయమాటలకు మోసపోవద్దు
– గత ఎన్నికల నష్టాన్ని రాబోయే ఎన్నికల్లో భర్తీ చేయాలి
– ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

కారేపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :తెలంగాణ రాష్ట్రం సాధించేటప్పుడు కెసిఆర్ కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలిచారని భవిష్యత్తులో సైతం కేసీఆర్ అభివృద్ధి కి అండ గా నిలబడి మద్దతు తెలపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్, వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ అన్నారు. రైతు వేదికల ప్రారంభోత్సవం అనంతరం మంగళవారం మండల పరిధిలోని రొట్టమాకు రేవు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్ అధ్యక్షతన బహిరంగ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో శక్తివంచన లేకుండా అభివృద్ధి చేశానని రాబోయే కాలంలో సైతం సింగరేణి మండలాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేసేలా కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరు అడగకుండానే సంక్షేమ ఫలాలు అందించిన వ్యక్తి కెసిఆర్ అన్నారు. గత పాలకుల సమయంలో ఫిబ్రవరి నెలలో పర్యటనకు రావాలి అంటే ఏ విద్యుత్ సంస్థ ముందు ధర్నా నిర్వహించారు ఎక్కడ నీటి కోసం రాస్తారోకో చేయాలో ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొందని, ప్రస్తుతం ఎక్కడైనా విద్యుత్ సంస్థల ముందు, నీటి కోసం ధర్నాలు చేసినట్లు దాఖలా లేవన్నారు. పార్లమెంట్లో తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి మంచినీరు ఇచ్చిన రాష్ట్రం ఏది అని అడిగిన ప్రశ్నకు, రాష్ట్రంపై నిందలు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం అధికారికంగా పార్లమెంట్ సాక్షిగా ఇంటింటికి తెలంగాణ రాష్ట్రంలో మంచినీరు అందిస్తున్నదని తెలిపారు అన్నారు ప్రతిపక్షాలు మెచ్చుకునేలా కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నాడని మూడోసారి మిత్రుడు కేసీఆర్ ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి లో పెట్టించేందుకు అండగా నిలవాలి అన్నారు. కాగా సభలో కొంతమంది ప్రజాప్రతినిధులు తమ సమస్యల విన్నవించుకోగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మించేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని నాగేశ్వరావు పేర్కొన్నారు. రోట్టమాకు రేవు సర్పంచ్ ఈసం అరుణ బోరు కావాలని అడగటంతో నామ ముత్తయ్య ట్రస్ట్ నుండి మంజూరు చేస్తున్నానన్నారు. గేట్ కారేపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని నాలుగు గ్రామాలకు 5 లక్షల చొప్పున 20 లక్షల రూపాయల ఎంపీ అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఇంకా మండలంలో ఎంపీ నిధులు కేటాయించని గ్రామాలకు అభివృద్ధి నిధులు మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాస్ రావు, సొసైటి చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ దారావత్ మంగిలాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

బోనకల్,
ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :
మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు అనుభూతుల వీరబాబు అనుభూతుల వీరబాబు(30) మంగళవారం కళ్ళు గీయటానికి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు నడుముకున్న ముత్తాదు చెట్టు పైనుండి క్రింద పడగా నడుము భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది కోట బాన్ సహాన్ ముల్లపాటి నరసింహారావులు ప్రధమ చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు

నాడు మురికి కూపం...

(మొదటి పేజీ తరువాయి)

సమస్యతో ఇబ్బంది పడుతుండడం, తద్వారా దోమల బెడద, వెరసి ప్రజారోగ్యం, పారిశుధ్య నిర్వహణ మున్సిపల్ యంత్రాంగానికి సవాలుగా మారింది. దీనికితోడు విలువైన ప్రభుత్వభూమి ఆక్రమణలను తొలగించడం సైతం అధికార యంత్రాంగానికి అలవికాని పనిగా మారింది. ఈ దుస్థితిని ఎలాగైనా తొలగించాలన్న లక్ష్యంతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్ వి.పి.గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి చొరవతో ఈ ప్రాజెక్టు డిజైన్ల రూపకల్పన మొదలు, క్షేత్రస్థాయిలో అమలు దాకా నిత్యం పర్యవేక్షిస్తూ, అవసరమైన సలహాలు, సూచనలు చేస్తూ ఈ ప్రాజెక్టు విజయవంతం చేయడంలో ప్రముఖపాత్ర పోషించారు.



ఖమ్మం పరిసర ప్రాంతాల్లోని గ్రామాల రైతుల పంటపొలాలకు సాగునీరు అందించే లక్ష్యంతో అప్పట్లో ఏర్పాటు చేసుకున్న గోళ్లపాడు ఛానెల్ కాలక్రమంలో పడావు పడింది. దీంతో పెరిగిన నగరీకరణ వల్ల డ్రైనేజి గా మారింది. నగరంలోని సుమారు 28 డివిజన్లకు పైగా ఏరియాలోని మురికినీరు ఈ ఛానల్ ద్వారా ఎంబీ గార్డెన్స్, సారధినగర్, జూబ్లీపుర, కాల్వొడ్డు, ఆంజనేయస్వామి టెంపుల్, మోతినగర్, వెంకటలక్ష్మి థియేటర్, వాసవి కళ్యాణమండపం, బురదరాఘవా పురం, గాంధీచౌక్, గాంధీనగర్, సుందరయ్యనగర్, ప్రకాష్ నగర్, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతం, కుమ్మరిబజార్, మంచికంటినగర్, దాల్ మిల్ ఏరియా, కోల్ స్టోరేజి ఏరియా, శ్రీనివాసనగర్ మీదుగా మున్నేరుకు దారి తీసే ఈ డ్రైనేజి ప్లోను, ఎస్టీపీలో ప్రాసెస్ అనంతరం మున్నేరుకు మళ్లించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఖమ్మం నగర ప్రజలను గోళ్లపాడు ఛానెల్ మురికికూపం నుంచి రక్షించడం, విలువైన భూముల ఆక్రమణలను తొలగించడం, తద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడడం, డ్రైనేజి వాటర్ ట్రీట్మెంట్ ద్వారా పర్యావరణ హితంగా మార్చి నదీకాలుష్య నివారణకు తోడ్పడడం ఈ ప్రాజెక్టు లక్ష్యాలు. అభివృద్ధి అనంతరం ఈ ఛానల్ ప్రాంతాన్ని ప్రజల నిత్యజీవితానికి అనువుగా మార్చడంతో పాటుగా విశాలమైన పార్కింగ్ ప్రదేశం, అందమైన కళతో కూడిన గేట్లు, ఫౌంటెన్ల ఏర్పాటు, పార్కులు, పిల్లల ఆటస్థలాలు, ఓపెన్ జిమ్లు స్కేటింగ్ రింగులు, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బాస్కెట్బాల్, షటిల్, మెగా చెస్ బోర్డు, పంచతత్వ మెడిసినల్ ప్లాంటేషన్ సహా ఇంకా మహిళలు, వృద్ధులు కూర్చోడానికి బెంచ్లు ఏర్పాటు చేశారు. ప్రకాష్ నగర్, ప్రొఫెసర్ జయశంకర్ పార్కు, పుచ్చలపల్లి సుందరయ్య పార్కు, మంచికంటి రామకిషన్ రావు పార్కు, కాళోజి నారాయణరావు పార్కు, దాల్మిల్ పార్కు, వనజీవి రామయ్య పార్కు, కొండా లక్ష్మణ్ బాపూజీ పార్కు, మోతీనగర్ పార్కు, కాల్వఒడ్డు వెండిరగ్ జోన్, జూబ్లీక్లబ్ వద్ద రజబ్ అలీ పార్కు, ఎఫ్సీఐ గోడౌన్ పార్కు, ఇలా మొత్తం పదకొండు ఉద్యానవనాలను ఏర్పాటుకు తలపెట్టారు. ఇప్పటికి ఏడు పూర్తికాగా, మరో నాలుగింటి పనులు శరవేగంగా సాగుతున్నాయి. అయితే భవిష్యత్లో సైతం ఎలాంటి ఆక్రమణలకు తావివ్వని విధంగా చెయిన్లింక్ మెష్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

గోళ్లపాడు ఛానెల్ అభివృద్ధి క్రమంలో ఇక్కడ ఏళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న 812 నివాసాలను తొలగించి వారికి వైఎస్సార్ నగర్లో సకల సౌకర్యాలతో పునరావాసాన్ని ఏర్పాటు చేయడం పూర్తయింది. ఇప్పటిదాకా 10.60 కి.మీ మేర అభివృద్ధి పరచిన గోళ్లపాడు ఛానెల్ ద్వారా 32 ఎకరాలను ''స్వాధీనం చేసుకుని పార్కులు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో మియావకీ ఫారెస్ట్తో పాటు ఇంకా ప్లాంటేషన్ ఏర్పాటు సైతం పూర్తయింది. దీన్లో 6.5 కి.మీ మేర వరద నివారణ కోసం వర్షపు నీటి ప్రవాహానికి డ్రైన్లు నిర్మించి మున్నేరుకు మళ్లించారు. నిత్యం రెండు కోట్ల లీటర్ల మురికినీటిని శుద్ధిచేసే సామర్థ్యంతో ఏర్పాటు చేసిన మురుగునీటి శుద్ధ కేంద్రం నిర్మాణంలో ఉంది. గోళ్లపాడు ఛానెల్ అభివృద్ధికి డిజైన్ల రూపకల్పన నుంచి అమలు దాకా సరైన సమయంలో విజయవంతంగా పూర్తిచేసిన మున్సిపల్ ఎస్ఈ వి. రంజిత్ సహా మున్సిపల్ ఇంజినీరింగ్ బృందాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్ వి.పి.గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి అభినందించారు.

ఏజెన్సీ ప్రాంత వాసులకు పోలీసులు అండ

– జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి

– గుత్తి కోయ గ్రామంలో సోలార్ వీది లైట్లు ప్రారంభం – ఆదివాసి యువకులతో వాలీబాల్ ఆడిన ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 21 (మనం ప్రతినిధి) : ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పినపాక మండలానికి చెందిన పిట్టతోగు గుత్తికోయ గ్రామంలో ఏర్పాటు చేసిన 05 సోలార్ విద్యుద్దీపాలను(వీది లైట్లు) మంగళవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ప్రారంభించారు. గ్రామంలోని 22 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రెండు చొప్పున దోమ తెరలను అందజేసారు. ఇందులో భాగంగానే తిర్లాపురం, నీలాద్రిపేట, నెమలిగూడెం, పడిగాపురం గుత్తికోయ గ్రామాలకు కూడా మొత్తం 22 సోలార్ విద్యుద్దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తరువాత అక్కడ ఉన్న యువకులకు వాలీ బాల్ కిట్ ను అందజేసి వారితో కలిసి సరదాగా ఆటలో పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ జిల్లా గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఛత్తీస్గడ్ రాష్ట్రం నుండి వలస వచ్చి జీవనం సాగిస్తున్న గుత్తికోయ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమం, అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. కరెంట్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న గుత్తికోయ గ్రామాల్లో ముందుగా సోలార్ వీది దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి మారుమూల గ్రామాలలో కనీస సదుపాయాలను ఏర్పాటు చేయడానికి తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామని తెలియ జేశారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులుగా మారి,వారి స్వప్రయోజనాల కోసం అమాయకులైన గుత్తికోయలను ఉపయోగించు కుంటున్నారని అన్నారు. ఎలాంటి ఆపదలు తలెత్తినా పోలీసు వారి సహాయ సహకారాలు పొందాలని తెలిపారు. తమ గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తున్న పోలీసువారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. నిరంతరం గుత్తికోయ గ్రామాలను సందర్శిస్తూ,వారికి కనీస సౌకర్యాలను సమకూర్చటానికి కృషి చేస్తున్న మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, ఏడూళ్ల బయ్యారం సిఐ రాజగోపాల్,ఎస్సై నాగుల్ మీరా మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, సిఐ రాజగోపాల్, ఎస్ఐ నాగుల్ మీరా, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన చందా సంతోష్ కుమార్

కరకగూడెం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): కరకగూడెం మండల పరిదిలోని కరకగూడెం గ్రామానికీ చెందిన బాదె.సంతోష్ ఇటివల రోడ్డు ప్రమాదంలో మరణించారు. అదేవిధంగా కరకగూడెం గ్రామానికి చెందిన నట్ల. ముత్తయ్య అనారోగ్యంతో మరణించగా వారి స్వగృహాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాదె.సంతోష్ ,నట్ల.ముత్తయ్య కుటుంబానికి 25 కెజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు.అదె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుడగం.రాము ప్రమాదవశాత్తు కిందపడి చేయి విరిగిన విషయం తెలుసుకొని అయన నివాసనికి వెళ్లి పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,బట్టుపల్లి సర్పంచ్ తోలెం. నాగేశ్వరరావు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి.వెంకటేశ్వర్లు,మహిళా నాయకురాలు చందా.వెంకట రత్నమ్మ,మండల కార్యదర్శి షేక్ రఫీ, బైరిషెట్టి.రామారావు, , దర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ పర్యటన

రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల, నిర్మాణానికి ప్రత్యేక చొరవ

ఇల్లందు ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః ఇల్లందు మున్సిపల్ వార్డులలో టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలిస్తూ అభివృద్ధి ధ్యేయంగా ఇల్లందు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండడానికి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ వార్డుల్లో క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమాలను చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం 11 12 13 14 15 16 వార్డులలో పర్యటించారు. ప్రస్తుతం ఇల్లందు మున్సిపల్ శాఖలో మున్సిపల్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ల వివాదాలతో అభివృద్ధి కి ఆటంకం రాకుండా ఉండడం కోసం స్వయంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ వార్డుల్లో పర్యటన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇల్లందు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు రంగంలోకి దిగిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ వార్డుల పర్యటన కార్యక్రమంలో భాగంగా 11 వ వార్డ్ లో స్థానిక వార్డు కౌన్సిలర్ జెకె శ్రీను, అధ్యక్షతన విస్తృతంగా పర్యటించారు.. వార్డ్ పర్యటనలో పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ దృష్టికి ఎన్నో ఏళ్లుగా పాసి కుటుంబాలకు సంబంధించిన స్మశాన వాటిక స్నాన ఘట్ట

నిర్మాణానికి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కృషి చేస్తానని వెంటనే నిర్మాణ దిశగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.. అంతేకాకుండా వార్డులో నెలకొన్న డ్రైనేజీ, రోడ్లు, కల్వర్టుల, నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో పాటు మరికొన్ని సమస్యలను కూడా తెలుసుకొని పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది...

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

– సిడిపిఓ నిర్మలాజ్యోతి

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : గర్భిణీలు, బాలింతలు కచ్చితంగా పౌష్టికాహారం తీసుకోవాలని, కౌమరదశలో ఉన్న యువతులు సైతం మంచి ఆహారాన్ని తీసుకోవాలని సిడిపిఓ నిర్మలాజ్యోతి సూచించారు. మంగళవారం మద్దుకూరు గ్రామ శివారులోని గొత్తికోయల గ్రామాన్ని శిశుసంక్షేమశాఖ, వైద్యారోగ్యశాఖలు సంయుక్తంగా సందర్శించి, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పేదలకు వస్తువులు, ఆహారాన్ని, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అనాధలైనా చిన్నారులుంటే తమకు తెలియజేయాలని, వారి బాగోగులను చూసుకోవడానికి ప్రత్యేక సెంటర్లు ఉన్నాయన్నారు. రక్తహీనత సమస్య ఉంటే వెంటనే వారికి తగిన ఆహారాన్ని అందించాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాణి, శకుంతల, వైద్య సిబ్బంది సుశీల, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంపై వైసిపి దాడి హేయమైన చర్య

దాడిని ఖండించిన ఇల్లందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్రగడ వంశీ

ఇల్లందు ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై వైసీపీ గుండాలు చేసిన దాడిని ఇల్లందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు ముద్రగడ వంశీ నుండి తీవ్రంగా ఖండించారు. ఇల్లందు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ స్థాయి నాయకులు ముద్రగడ వంశీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సీఎం హోదాలో ఉండి జగన్మోహన్ రెడ్డి. టిడిపి కార్యాలయం పై ఇలా దాడులు చేయించడం సరికాదని ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. గతంలోనూ వైసీపీ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం పై కూడా ఇలాంటి దాడులకు పాల్పడిందని ప్రతిపక్ష పార్టీపై ఇలాంటి దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వారు విమర్శించారు, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి రాష్ట్రంలోనూ ఆనాడు ప్రభుత్వంలో ఉన్నప్పుడు, ఇటు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి దాడులు జరగలేదని, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ప్రతిపక్షాలపై ఇలాంటి దాడులు చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం శ్రేయష్కరం కాదని, ప్రతిపక్ష నేతలు పాదయాత్రలు చేస్తున్న,ప్రజల్లో వెళుతున్న ఒర్వలేని ప్రభుత్వం ఇలా అడ్డుకట్టగా ఇలా దాడులు చేస్తుందని,ఇలాంటి దాడులు పునరౌతాం అయితే ప్రజాక్షేత్రంలో వైసిపికి ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు, ఈ దాడిని ఇల్లందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర స్థాయిలో ఖండించారు. ఈ కార్యక్రమంలో పాలమాలు బాలకృష్ణ, చాందావత్ రమేష్ బాబు, శ్యామ్ తీవరి, మనుబోతుల నర్సయ్య,కంది రవి, రాజు గౌడ్, గోపాలకృష్ణ, గోగేలా రాజేష్ తదితరులు ఖండించారు.

మనం మహబూబాబాద్

ఘనంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆవిర్భావ దినోత్సవం

– ముఖ్య అతిథిగా పాల్గొన్న కురవి సబ్ ఇన్స్పెక్టర్ రాము నాయక్

కురవి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పి.ఆర్.డి) సంఘం ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం నాడు కురవి మండల కేంద్రంలోని గుడి సెంటర్లో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ రాము నాయక్. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ రాము నాయక్ కేక్ కట్ చేసి వికలాంగుల అందరికీ శుభాకాంక్షలు తెలిపి. వికలాంగులను ఎవరైనా తిట్టినా, కొట్టిన చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పి.ఆర్.డి) జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా పాల్గొని. ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంలోని గుడి సెంటర్లో నిర్వహించి ఎన్.పి.ఆర్.డి జెండా ఆవిష్కరించిన సయ్యద్ ఖాజా. ఈ సందర్భంగా సయ్యద్ ఖాజా మాట్లాడుతూ. 2010 ఫిబ్రవరి 20-21 తేదీలలో ఆత్మ గౌరవం హక్కుల సాధన లక్ష్యంతో సంఘం ఆవిరించడం జరిగింది. నేటికీ 13 వసంతాలు పూర్తి చేసుకున్నది. ఈరోజు నుండి 28 వరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో జెండా ఆవిష్కరణలు చేయాలని అన్నారు. సంఘం ఆవిర్భావం నుండి వికలాంగుల హక్కుల కోసం అనేకమైన పాలకవర్గాల పై రాజిలేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఎన్.పి. ఆర్.డి కె ఉన్నదని వారు గుర్తు చేశారు. 13 సంవత్సర కాలంలో భారతదేశంలో వికలాంగుల పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు చేసి విజయాలు సాధించు కున్నామని అన్నారు. 2016 ఆర్.పి.డి చట్టం యూనివర్సల్ గుర్తింపు కార్డులు, ఉపాధి హామీ పథకంలో 150 రోజులు పెన్షన్ పెంపు, కొత్త అంత్యోదయ కార్డులు, 3 నుంచి 4 శాతం ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై పోరాడిందని అన్నారు. సంక్షేమ పథకంలో 5 శాతం రిజర్వేషన్ సాధించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రడం గౌరమ్మ, కర్నాటి మల్లికార్జున్, ముత్తినేని సీతారామయ్య, బత్తిని వెంకన్న, అజ్మీర వీరన్న, కందిపాటి ఉమేష్,ఈర్ల యాకయ్య,ఈ.ఉపేందర్, ఎస్. కే పాషా, భూక్య రవీందర్, సి.హెచ్ పద్మ,ఎన్.మణెమ్మ, గుంజ వెంకట్ రాములు, ఎల్ది. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సర్కారు పతనం తథ్యం

తొర్రూరు, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : ప్రజా గోస-బీజేపి భరోసా యాత్ర లో బాగంగా మంగళవారం తొర్రూర్ మండలంలోని వెంకటాపురం గ్రామంలోకొండ యాకన్న,అమర్ సింగ్ తండాలో జాటోత్ సురేష్ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ ప్రజాకంఠక పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జోస్యం చెప్పారు.కేసిఆర్ సర్కారు పతనం తథ్యం అని తెలిపారు.కేసిఆర్ నిరంకుశ నియంత్రుత్వ పాలన పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందని దాన్ని కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ పై ప్రధాని నరేంద్ర మోడీ గారి పై అనుచిత వ్యాఖ్యలను చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారు అని తెలిపారు.పేదల ప్రజలకు అండ బీజేపీ జెండా అని తెలిపారు.పేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నారు అని తెలిపారు.రైతులు, నిరుద్యోగ యువత,అన్ని వర్గాల ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లేగా రాం మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, దుబ్బ రాజశేఖర్,నూకల నవీన్,గంధం రాజు,సుమన్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవ వేడుకలు సృజనాత్మకతకు ప్రతీక

– కొమ్మనపల్లి హెచ్ఎం రాయిపెల్లి యాకయ్య

తొర్రూరు, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : పిల్లల సృజనాత్మకతకు ప్రతీక అని కొమ్మనపల్లి పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాయిపెల్లి యాకయ్య అన్నారు. కొమ్మనపల్లి ప్రాధమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఉదయమే విద్యార్థిని, విద్యార్థులు రంగు రంగుల చీరలతో అచ్చం ఉపాధ్యాయుల వలె వచ్చి 9 గంటలకె పాఠశాలకు వచ్చి ప్రార్ధన చేయించి 1నుండి 5 తరగతుల వరకు అన్ని సబ్జెక్టులు బోధించారు.ఈ సందర్భంగా నేటి హెచ్ఎం తేజశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాయి పెల్లియాకయ్య మాట్లాడుతూ చిన్నప్పటి నుండి క్రమశిక్షణ తో మెలిగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని అన్నారు.స్వీయ క్రమశిక్షణ జీవితానికి శ్రీరామ రక్ష అన్నారు.ప్రధానోపాధ్యాయులుగా తేజశ్రీ, ఎంఈఓగా ఇందు, డీఈఓగా కావ్య,పీఈటీగా కళ్యాణ్ రామ్, ఉపాధ్యాయులు గా, నందిని, మహేశ్వరి, స్వప్న, ప్రశాంతి, నందు, మమత, సోని ,సక్కుబాయ్ భూమిక, నరేష్, కార్తిక్, రాహుల్, మణికంఠ, సెక్యూరిటి గా కిరణ్,నరేష్ నటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చందా రవీంద్రకుమార్, ఏడబ్ల్యుడబ్ల్యు సునీత, ఆయా గమ్మి.జ్యోతి ,తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

– ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య

తొర్రూరు, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : రెండో విడత కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని టీక్యా తండా, కంటాయపాలెం గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ గుండాల మురళీధర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ కౌసల్య, ఉప సర్పంచ్ వెంకన్న, కంటి వెలుగు వైద్యుడు హరికృష్ణ సిహెచ్ఓ రుద్రపతి విజయ్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నీతారాములు, గ్రామ అధ్యక్షులు జగన్, గ్రామ ఇంఛార్జి కుర్ర శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు జాటోత్ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ప్రముఖులు

కురవి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : కురవి మండల కేంద్రానికి చెందిన తాళ్లూరి సంతోష్-సంధ్య దంపతుల కూతురు రియాన్షి మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరయి ఆశీర్వదించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య,యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, జిల్లా పంచాయతీ అధికారి ధన్సింగ్,ఎంపీడీఓ సరస్వతి, ఎంపీఓ రఘుపతి, ఏపీఓ యకాంబరం,తోట రమేష్,డాక్టర్ శ్రీనివాస్, బలగాని నవీన్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన శ్రీశైలం, యూత్ మండల నాయకులు బాణోత్ గణేష్,మైనార్టీ నాయకులు ఎస్.కె. మదార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ రెడ్యానాయక్

కురవి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : అభివృద్ధి కి కేరాఫ్ అడ్రస్ రెడ్యానాయక్ .సి సి రోడ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి . నేడు కురవి మండలం బంచరాయి తండాలో డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట లాలయ్య ,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్ సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శరత్, యంపిటిసి బానోత్ లక్ష్మి లాలు, పంచాయితీ సెక్రటరీ, కరుణాకర్,వీర్య నాయక్,తేజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి వెలుగు కంటి వెలుగు

– జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బజ్జూరి ఉమా పిచ్చి రెడ్డి

కురవి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : నేడు అయ్యగారి పల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ముఖ్య మంత్రి వర్యులు తెలంగాణ జాతిపిత కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశ పెట్టినందున ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో తమ కంటిపరీక్షలు చేయించుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి ,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, సురేందర్,ఆశా వర్కర్లు,ఏఎన్ ఎం లు , వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు..

కురవి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : కురవి మండలం లోని ఎంపీయుపిఎస్ ,సూదనపల్లిలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్ర ధా నో పా ధ్యా య లు ధరావత్ వెంకన్న ,తెలుగు పండిట్ చిన్నమ్. ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయులు బి. తాతారావు ,జి. మాధవరావు, అంగన్వాడీ టీచర్లు నాగేంద్ర, జ్యోతి ,అంగన్వాడి ఆయా లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

భవిష్యత్ కు 10వ తరగతి ఫలితాలే లక్ష్యాలను నిర్దేశిస్తాయి

– పదవ తరగతిలో 10/10 మార్కుల సాధింపుకు ప్రణాళిక అవసరం : కలెక్టర్ శశాంక

మరిపెడ, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): విద్యార్థులు ప్రణాళిక పరంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని, అనుమానాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ శశాంక విద్యార్థులకు ఉద్బోధన చేశారు. మంగళవారం మరిపెడ జడ్పి హై స్కూల్ తో పాటుగా మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు . తొలుత మరిపెడ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఏడు స్కూల్స్ నుంచి 143 విద్యార్థులు పాల్గొన్నారు. పదవ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలు మార్పు చేయడం జరిగిందని గతంలో ఉదయం సాయంత్రం రెండు దఫాలుగా పరీక్షలు నిర్వహించే వారని ప్రస్తుతం ఒకే ప్రశ్న పత్రా వాళ్ళని 80 మార్కులతో ఇవ్వనున్నట్లు చెప్పారు.వ్యాస రూప ప్రశ్నలు లఘు ప్రశ్నలు బిట్ ప్రశ్నలు వంటివి ఉంటాయని ఆయా ప్రశ్నలను బట్టి సమాధానాలు రాయవలసి ఉంటుందని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు అలాగే ప్రశ్నాపత్రాల కు జవాబు రాయడంలో ఛాయిస్ కూడా తగ్గించినట్లు తెలియజేశారు. మ్యాథ్స్ ఫిజిక్స్ సబ్జెక్టుల ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొనవలసి ఉంటుందన్నారు విద్యార్థులకు ప్రతిరోజు సామర్థ్యం పెంచే పరీక్షలు నిర్వహిస్తూనే వారిలో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యకై పదును పెట్టాలన్నారు సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని వారిలో దాగి ఉన్న అపోహలను భయాందోళనలను తొలగింపజేసి ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాసేందుకు సంసిద్ధం చేయాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు దినసరి కార్యక్రమాలను టైం టేబుల్ ఏర్పాటు చేసుకోవాలని తద్వారా ఆరోగ్యకరంగా ఉండగలుగుతామని విద్య లో కూడా ముందంజలో ఉంటారన్నారు. విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్స్ ను అందించడం జరిగిందని అదేవిధంగా అల్పాహార విందుకు కూడా చర్యలు తీసు కుంటున్నా మన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరిపెడ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కు చెందిన ప్రవళిక మాట్లాడుతూ తద్వారా ఆత్మ ధైర్యం పెరిగింది అన్నారు తానం చెర్ల కు చెందిన అంకిత మాట్లాడుతూ డాక్టర్ అయ్యేందుకు నిర్దేశించుకునేందుకు ఇదొక వేదికగా నిలిచిందని నా తోటి వారు కూడా నాతో పోటీ పడాలని కోరుకుంటున్నాను అన్నారు జడ్పీహెచ్ఎస్ కు చెందిన అంజలి మాట్లాడుతూ అవగాహన సదస్సు వల్ల భయం పోయిందని స్టేజి వద్దకు వచ్చి మాట్లాడే ధైర్యాన్ని ఇచ్చిందని మార్కులు స్కోర్ పెంచేందుకు ఇలాంటి అవగాహన సదస్సులు ఉపయోగపడ తాయన్నారు ఉపాధ్యాయులు కూడా తమకు సలహాలు సూచనలు ఇస్తూ మార్గనిర్దేశం చేస్తున్నట్లు తెలియ చేశారు. అనంతరం మరిపెడ మోడల్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన మూడు స్కూల్స్ నుంచి వచ్చిన 235 మంది విద్యార్థిని విద్యార్థులతో అవగాహన సదస్సు లో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రాక్టీసులు టెస్టు నిరంతర శ్రమ విద్యార్థుల ప్రగతికి సోపానం అన్నారు ప్రణాళిక బద్దంగా చదివి పోటీతత్వంతో జిపిఏ 10 బై 10 సాధించాలన్నారు. ప్రతి విద్యార్థిలో విద్య పట్ల కసి పెంచుకోవాలని పట్టుదలతో భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలన్నారు. ఈ అవగాహన సదస్సులో ఆర్డిఓ రమేష్ డీఈఓ రామారావు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి తాసిల్దార్ రాంప్రసాద్ విద్యాశాఖ అధికారులు బుచ్చయ్య సహాయ కోఆర్డినేటర్ ఉపేందర్ హెచ్ఎం అనంతరావు ఆర్పీలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయం

– అభివృద్ధి నిరంతర ప్రక్రియ : డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): భారాసా ప్రభుత్వ హయాంలో పల్లెలు విశేషంగా అభివృద్ధి చెందాయని, పల్లెల అభివృద్ధిలో భాగంగా రవాణా కోసం రహదారులు, అంతర్గత రహదారుల నిర్మాణాలు, రెన్యూవల్కు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన రూ.20లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడచిన ఎనమిదేళ్లలో తెలంగాణలో పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని, ఎటు చూసిన పచ్చటి పంటలతో సస్యశ్యామలంగా మారాయన్నారు. ఇంటి నుంచి గ్రామం వరకు అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్న భారాసా ప్రభుత్వానికి ఎల్లప్పుడు రుణపడి ఉండాలని, నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి భారాసా ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేతుల మీదుగా ఏదో రూపేన సాయం అందుతుందన్నారు. ప్రజల కోసం అహర్నిషలు కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని మరో మారు ఆశీర్వదించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గుండెపుడి గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనుల కోసం సీడీఎఫ్ నిధుల నుంచి రూ.10లక్షలు అందిస్తున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గంలో ఎన్నో రోడ్లు, వంతెనలు, అంతర్గత రహదారులు, మరమ్మతులు, రెన్యూవల్ పనులు మంజూరై ఉన్నాయని, కాంట్రాక్టర్ల జాప్యం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఇందు కోసం ఇప్పటికే ప్రజా ప్రతినిదులకు, అధికారులకు రివ్యూ మిటింగ్ ఏర్పాటు చేసి మంజూరైన పనుల తాలుకా వివరాలు, వాటికోసం చేయాల్సిన తర్ఫీదుని వివరించటం జరిగిందన్నారు. మంజూరైన పనులన్ని త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం నేతావత్ తండాకు చెందిన బారాసా నాయకుడు భద్రు గత కొంత కాలముగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఇంటికెళ్లి పరామర్శించారు. ఆయా కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మెన్ కుడితి మహేందర్ రెడ్డి, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, సర్పంచ్ కిషన్ రెడ్డి, ఎంపీటీసీ రజిత చిరంజీవి, భారాసా నాయకులు జగదీష్ రెడ్డి, సుధాకర్, శ్రీను, గుండెపుడి పార్టీ అధ్యక్షుడు రామ్మూర్తి, కృపాకర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారుల లిస్టు బయటపెట్టి వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలి

– లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు భీమా నాయక్

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : మానుకోట జిల్లాలో భూ కబ్జాలను ఆపాలని భూ కబ్జాదారుల లిస్టు బయటపెట్టి వారిపై రౌడీషీటర ఓపెన్ చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు భీమా నాయక్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా,మల్యాల రెవెన్యూ గ్రామం లోనీ దామ్య తండా గ్రామపంచాయతీ శివారు లో గత 2 సంవత్సరాల క్రితం బనోత్ గణేష్ అనే రైతు మానుకోట జిల్లా వాసులైన పూసపల్లి రాజ రాములు తండ్రి భద్రయ్య కు సర్వే నంబర్ 398/30 లో 4 ఏకరాల భూమి నీ అమ్మినారు. ఇప్పటివరకు నగదు రూపంలో లో 50 లక్షల రూపాయలు గణేష్ కి ముట్టినవి. మిగితా 49 లక్షల రూపాయలు ఇవ్వకుండా గత రెండు సంవత్సరాల నుండి తిప్పుతూ ఉన్నారుని, డబ్బులు ఇవ్వనందున ఆ భూమి సాగు చేయడానికి వెళ్తే బదులుగా ఆయనపైనే అక్రమ కేసులు బనాయించారని అన్నారు. గణేష్ అమ్మిన భూమి పక్కనే మూడు ఎకరాల 13 గుంటల భూమిని కబ్జా చేసుకున్నారని తెలిపారు. భూ కబ్జాదారుని పై ఎందుకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు. ఈ సమావేవంలో పార్లిమెంట్ ఇంచార్జీ వినోద్ నాయక్,రూరల్ మండలం అధ్యక్షులు సుధాకర్ నాయక్, అర్బన్ అధ్యక్షులు కిరణ్ నాయక్,మహబూబాబాద్ మండల ప్రధాన శ్రీనివాస్ నాయక్,మానుకోట ఇంచార్జీ రాందాస్ నాయక్, జిల్లా అధ్యక్షులు శివవర్మ నాయక్, జిల్లా నాయకులు సురేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

హర్ష ఆప్టికల్స్ నిర్వాహకుడిపై ఆరోపణలు నిరాధారం

– కంటి ఆపరేషన్లు చేసుకున్న లబ్ధిదారులు

తొర్రూరు, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : సేవా దృక్పథంతో ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించిన హర్ష ఆప్టికల్స్ నిర్వాహకులపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని కంటి శస్త్ర చికిత్సలు చేయించుకున్న దాట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూరులోని హర్ష ఆప్టికల్స్ నిర్వాహకుడు రాంపల్లి రవిపై వచ్చిన నిరాధార ఆరోపణలపై కంటి పరీక్షలు చేయించుకున్న లబ్ధిదారులు మంగళవారం వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....దృష్టి లోపాలు ఉన్న పలువురం హర్ష ఆప్టికల్స్ నిర్వాహకుడు రాంపల్లి రవిని సంప్రదించగా హైదరాబాదులో ఉచిత కంటి ఆపరేషన్ల వివరాలు వెల్లడించారని, అనంతరం హైదరాబాదులోని వెస్ట్ మారేడుపల్లిలోని పుష్పగిరి ఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడి ఆపరేషన్లు చేసేందుకు వారిని ఒప్పించారని తెలిపారు. ఈ నెల 14న కంటి ఆపరేషన్ల నిమిత్తం దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన 22 మందిని హైదరాబాదులోని కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారని వివరించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా కేవలం వాహన రుసుము స్వీకరించి ఆసుపత్రికి తీసుకెళ్లారని తెలిపారు. ఆపరేషన్లు చేయించి, మందులు, కంటి అద్దాలు ఇప్పించి క్షేమంగా ఇంటికి తీసుకువచ్చాడని గుర్తు చేశారు. సేవా దృక్పథం కలిగిన అలాంటి వ్యక్తిపై బురద చల్లడం సరైంది కాదన్నారు. హర్ష ఆప్టికల్స్ నిర్వాకుడు రవి స్పందిస్తూ.. పేద ప్రజలు తమపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు, ఆదరణను ఓర్వలేక పలువురు శక్తులు బురద చల్లుతున్నారని ఆరోపించారు. తాను రూ.2 వేల నుంచి 5 వేల వరకు డబ్బులు తీసుకొని కంటి ఆపరేషన్లు చేయించినట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న లబ్ధిదారులు మిడతపల్లి కొండమ్మ, చిత్తలూరి విజయ, తొణుకునూరి లక్ష్మమ్మ, గునగాని ముత్తయ్య, సంపెట పద్మ తదితరులు ఉన్నారు.

చెరువులో విహరించిన కళ్యాణవీరభద్రుడు

కురవి ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : మహాశివరాత్రి పర్వదినం వేళ కళ్యాణం చేసుకున్న శ్రీవీరభద్ర స్వామివారు.. భద్రకాళిసమేతంగా కురవి పెద్దచెరువులో తెప్పోత్సవం పేరుతో నిర్వహించారు ఈ..వేడుక .. శివరాత్రి వేసవిలో రావడం.. చెరువులో నీరు లేకపోవడం.. నిర్వహించాలనే ఆలోచన కలిగిన అధికారి రాకపోవడం వంటి అనేక కారణాలతో కురవి ఆలయ చరిత్రలో ఈవేడుక దశాబ్దాలనాటి గతించిన జ్ఞాపకంగానే మారింది. ఇప్పుడు కాళేశ్వరంతో ఎస్సారెస్పీ కాలువల ద్వారా సమృద్ధిగా కురవి చెరువులో నీరు చేరడం.. కార్యక్రమ నిర్వాహణ పట్ల పాలకమండలి, కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ చూపడంతో.. అంతరించిన ఆనవాయితీ మళ్ళీ ప్రారంభం ప్రారంభం అయినది. ప్రత్యేక సేవ పైన చెరువు వద్దకు చేరుకొని. ఊరగింపును శోభాయమానంగా నిర్వహించారు గాను జానపద కళారూపాలతో, మంగళవాయిద్యాలతో ఏర్పాట్లు చేశారు.. తెప్పోత్సవం తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేశారు.. కురవి స్వామివారి తెప్పోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ ఎస్ ఐ బానోత్ రాము ఆలయ చైర్మన్ రాము నాయక్ సర్పంచ్ నూతక్కి పద్మ నరసింహారావు వేద పండితులు కిడంబి శ్రీకాంత్ చార్యులు, ఆరాధ్యుల బాలకృష్ణ పండితులు పెనుగొండ అనిల్ శర్మ, పెండ్యాల శ్రీనివాస్ శర్మ, శ్రీకర్ , శివయ్య , ఆలయ సిబ్బంది ప్రాల్గొన్నారు